


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 40 | ఆదివారం 21 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 40 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 SUNDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


# వారిని ఆదుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం: సీఎం చంద్రబాబు



అమరావతి: ఉల్లి సాగు చేసే ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా ఈ నిర్ణయం తీసుకున్నామని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సహాయం అందిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ధరల పతనంతో నష్టపోతున్న రైతులను ఆదుకోవడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేస్తున్న రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. రైతులు తమ పంటను ఆరబెట్టి, గ్రేడింగ్ చేసుకుని మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చని, వారి పంట అమ్మకాలతో సంబంధం లేకుండానే 'ఈ-పంట' ఆధారంగా ఈ ఆర్థిక సహాయాన్ని నేరుగా అందిస్తామని ప్రభుత్వం వివరించింది. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే సిద్ధాంతాన్ని మా ప్రభుత్వం బలంగా నమ్ముతుంది. అందుకే అన్నదాతలకు ఏ కష్టం వచ్చినా ఒక అడుగు ముందుకేసి అండగా నిలుస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.గత 15 నెలల కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, అనేక సందర్భాల్లో వారిని ఆదుకున్నామని సీఎం గుర్తుచేశారు. తమ హయాంలో రైతుల సమస్యలపై వేగంగా స్పందించినట్లు తెలిపారు. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.3,200 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని, మద్దతు ధర లేక ఇబ్బంది పడిన మామిడి రైతులను రూ.260 కోట్లతో ఆదుకున్నామని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పతనమైనప్పుడు హెచ్‌డీ పొగాకు రైతులను రూ.271 కోట్లతో, కోకో గింజల రైతులకు రూ.14 కోట్లు ఖర్చు చేసి కిలోకు రూ.50 చొప్పున చెల్లించి భరోసా కల్పించామని పేర్కొన్నారు.అదేవిధంగా, కాఫీ పంటకు బెర్రీ బోరర్ వ్యాధి సోకినప్పుడు గిరిజన రైతులకు కేజీకి రూ.50 నష్టపరిహారం అందించామని, టమాటా రైతులు నష్టపోకుండా ఉండేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా రూ.12 కోట్లతో పంటను కొనుగోలు చేశామని చంద్రబాబు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని, కేవలం 15 నెలల కాలంలోనే ధాన్యం సేకరణకు రూ.13,500 కోట్లు ఖర్చు చేశామని ఆయన వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ సూచనలు పాటిస్తూ, డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 20 : బాపట్ల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.ఉమామహేశ్వర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ను శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం, ఇరువురు జిల్లాలోని పరిస్థితుల గురించి చర్చించుకున్నారు.


## నేను మళ్లీ చెబుతున్నా మనకు ఒక బలహీన ప్రధాని ఉన్నారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు" అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు.అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది.ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు" అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, "మోదీకి స్నేహితుడినని చెప్పుకుంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌ల వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి" అని ఆరోపించారు.హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.


## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

### హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు.ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొ నేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతు న్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల నియోజకవర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్టు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వెల్లడించారు. అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతులతో పాటు, కీలకమైన తాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు."శింగనమల నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి నియోజవర్గ రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ పరిధిలోని చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోక, నిర్లక్ష్యానికి గురయ్యాయి. గత ప్రభుత్వం కనీసం రోడ్ల మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి. వర్షాలకు నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ తరపున రోడ్ల మరమ్మతుకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని పవన్ కల్యాణ్ గారిని కోరడం జరిగింది.అలాగే, గండికోట రిజర్వాయర్ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాజెక్టు సమగ్ర నివేదికను ఆర్.డబ్ల్యూ.యస్, మిగతా శాఖల అధికారులు ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు కొరకు సమర్పించాను. నియోజకవర్గ పరిధిలోని తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలపడం జరిగింది. ముఖ్యంగా పుట్లూరు మరియు యల్లనూరు మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి గండికోట నీటి ప్రాజెక్టు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు పంచాయతీ రాజ్ శాఖ తరపున అనుమతులు ఇవ్వాలని కోరగా.. విషయాలన్నీ విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ గారు సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది" అని శ్రావణి శ్రీ వివరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధి : ఏలూరి


## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: నిత్యం చేతులను సబ్బుతో కడుక్కోవాలి,వేడి చేసిన నీరు త్రాగాలి




రాయల్ జర్నలిజం(పర్చూరు) సెప్టెంబర్ 20 : జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అభివృద్ధి చేయాలని నియోజకవర్గ శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్చూరు మండల కేంద్రం నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలసి రాష్ట్ర ప్రభుత్వము ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద్ర, స్వర్ణంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమం సూర్తి తో అధికారులు ప్రజా ప్రతినిధులు పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి పర్యటన మన పర్చూరు నియోజకవర్గానికి జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ రావడం శుభపరిణామ మరియు సంతోషకరం గా ఉందన్నారు.కలెక్టర్ కు నియోజవర్గానికి సంబంధించి ఇక్కడ ఉన్న పరిస్థితులు ఇవన్నీ కూడా వారికి వివరించే అవకాశం మనకు దొరికిందన్నారు. ఇంకా మనకేమి భయం లేదు మన సమస్యల్ని సమర్ధవంతంగా మంచి నైపుణ్యంతో వారు పరిష్కరిస్తారని నమ్మకం ఉందన్నారు. ముఖ్యమంత్రి గారు కూడా వారిని ప్రత్యేక శ్రద్ధతో బాపట్ల జిల్లా అభివృద్ధిలో వారు పాలుపంచుకోవాలని వారికి బాధ్యతలు అప్పజెప్పారని, ఒక మంచి వ్యక్తి మన ప్రాంతానికి అధికారిగా రావడం మనందరికీ ఒక అవకాశమని, మన శాశ్వతంగా ఉండే సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశం మనకి దొరికిందన్నారు.కలెక్టర్ గా బాపట్ల జిల్లాలో అత్యంత సమర్ధవంతంగా పనిచేసే మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలన్నారు. 2014 -2019 మధ్యకాలంలో కొంత మేరకు రోడ్లు వేసుకోవడం, ప్రతి గ్రామంలో ఘన వ్యర్థ ప్రార్ధన కలెక్షన్ పాయింట్స్ గాని ప్రాసెస్ చేసి దాన్ని నుంచి సంపద సృష్టించే కేంద్రాలు తయారు చేయడం జరిగిందన్నారు. 2014 – 19 మధ్య మనము చాలా అద్భుతంగా అభివృద్ధి చేసులోవడంతో కొన్ని పంచాయితీలు అయితే రాష్ట్ర స్థాయి,దేశ స్థాయిలో కూడా అవార్డులు పొందే స్థాయికి మన పంచాయతీలు ఎదిగాయన్నారు. 2019 – 24 మధ్య అభివృద్ధి జరగలేదన్నారు. ఈ రోజు దేశవ్యాప్తంగా మోడీ గారు రాష్ట్రవ్యాప్తంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎంతో శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కేవలం కార్యక్రమాలు ప్రచారం ద్వారా ప్రజలో చైతన్యం స్పృహ కలిగించి ఆ యొక్క అంశాల మీద వారికి ఒక స్పష్టత వచ్చి దానికి అములు చేసే దానికి ప్రోత్సహించడానికి మాత్రమే ఉపయోగపడతాయిని, ప్రభుత్వ విధానాలు మౌనిక సదుపాయాలు కల్పన ఇవన్నీ కూడా దానికి తోడైతేనే మనం అనుకున్న లక్ష్యలాను చేరుకుంటామని, 2024 లో మన ప్రభుత్వం ఏర్పడక దాదాపు మొదటి సంవత్సరంలో 45 కోట్ల రూపాయల తో మన నియోజకవర్గంలో పంచాయతీల పరిధిలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే గ్రామం మొత్తం కూడా ఒకేసారి డ్రైనేజి నిర్మాణం జరిగినప్పుడు మాత్రం మాత్రమే వందశాతం పూర్తి అయినట్లుని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం జిల్లా అధికారులు, పంచాయతీ అధికారంలో ఇంజనీరింగ్ అధికారులు, అనారోగ్య సిబ్బంది ఒక సమన్వయంతో పని చేస్తే రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ఒక సుందరమైన శుభ్రమైన గ్రామాలను తయారు చేసుకునే అవకాశం మనకి ఉందన్నారు. ఒక పద్ధతి ప్రకారం పని చేస్తే కొన్ని సంవత్సరాల్లో ఒక మంచి ఫలితాలు వస్తుందన్నారు. నియోజకవర్గంలో ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ గారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే ఒక థీమ్తో ఈరోజు పర్చూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం గురించి చాలా విస్తృతంగా అన్ని శాఖ అధికారులు కూడా తెలియజేయడం జరిగిందన్నారు.



ఈ శనివారం స్వచ్చంద,స్వర్ణాంధ్ర లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు పరిశుభ్రత పై నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా సామాజిక అటవీశాఖ ద్వారా జిల్లాలో కాళీ స్థలాలు ఉన్న ప్రతి చోట ఎక్కడ వీలైతే అక్కడ మనము మొక్కలు నాటాలని, ఎలాంటి మొక్కలు ఏ ప్రాంతంలో నాటాలని వంటి అంశాలు ఇవ్వాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇండ్ల వద్ద,ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలలు, వీదులో, రోడ్ల కు ఇరువైపులా మొక్కలు నాటాలని మొక్కకు మొక్కకు మధ్యలో ఎంత గ్యాప్ ఉండేలా చూడాలన్నారు. బాపట్ల జిల్లాలోబాపట్ల, చీరాల ఈ రెండు ప్రాంతాలలో ఒక అహ్లాదకరమైన ప్లాంటేషన్ జరగాలన్నారు. అక్టోబర్, డిసెంబర్ మధ్యలో రోడ్లకు ఇరువైపుల పసుపు రంగు లేదా ఎరుపురంగు పూలు లమొక్కలు నాటితే అహ్లాదకకరంగా ఉంటుందన్నారు. మొక్కల నాటి వాటి సంరక్షణ పై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే గారు సి



సి రోడ్ల కు నిధులు మంజూరు చేయాలని,స్మశానవాటికల కు భూమి కేటాయించాలని కోరడం జరిగుందని, రెండు రోజులలో నిధులు మంజూరు చేయాలని డ్వామా పి డి ఆదేశించారు. శాన వాటిక ఏ కులం వారైనా వాళ్ళకి ఎలాంటి సంప్రదాయ ఉన్నాయి దాని అర్థం చేసుకుంటూ భూమి చూపించాలన్నారు. ప్రభుత్వ భూమి తక్కువగా ఉంటే జిల్లాలో ఎవరైనా డొనేట్ చేయడానికి ముందుకు వస్తే పరిశీలించాలని, ఎక్కడ మనకు వీలే లేదు అన్నప్పుడు భూసేకరణానికి ఎంత డబ్బు ఖర్చవుతుందని నివేదికను15 రోజుల లో పంపించాలని ఆర్డీఓ ను ఆదేశించారు. ప్రభుత్వ భూమి లేక పోతే అప్పుడు ల్యాండ్ పూలింగ్ చేయాల్సిన అవసరం వచ్చిందో ఆ ప్రపోసల్ పంపించాలని ఆర్డీఓను ఆదేశించారు. ప్రభుత్వ వసతి, గురుకులాలూ ప్రోమో కేర్ సెంటర్ ప్రపోజల్ కూడా ఆ అడిగారు మనకు జిల్లాలో బాపట్ల చీరాలలో ప్రపోజల్ ఉన్నదన్నారు. మాటూరు సిహెచ్ సి కూడా ప్రోమో కేర్ మనకు వీలైతే దాని ప్రపోజల్ పంపించాలని, లేకపోతే ఆసుపత్రిని సమగ్రంగా డెవలప్ చేయడానికి సిఎస్ఆర్ లోనించిన తీసుకొని ఆసుపత్రిని డెవలప్మెంట్ చేస్తామన్నారు. జిల్లాలో వర్షాలు పడుతున్నాయని దీంతో దోమలు అభివృద్ధి చెందుతాయని దీని ద్వారా జ్వరాలు రావడం జరుగుతుందని దోమ కాటు వల్ల వైరల్ ఫీవర్స్ వస్తాయిని దీని గురించి విస్తృతంగా ప్రజలు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రజలందరు రెండు విషయాలను గుర్తు పెట్టుకొంటె, మిగిలినవి ప్రభుత్వము చేస్తుందన్నారు. ప్రజలందరికీ నేను రెండు విషయాల చెప్పుతున్నాను, ఇంటి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం, మీరు తాగే



నీళ్ళని వేడి చేసి చల్లారింది తాగండి ముఖ్యంగా పిల్లలకి తాగండి ఈ రెండు పనులు మీరు చేసుకొంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. ఈ మూడు మీరు చేస్తే మిగతాన్ని ప్రభుత్వ యంత్రాంగం చేస్తుందని, చ జిల్లాలో ఈ సీజన్ కూడా విజయవంతంగా దాటుతామన్నారు. అలాగే ఎక్కడైనా పిల్లలకి మెరుగైన వైద్య సేవలు అవసరం ఉన్నా సరే కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరైనా అదనంగా డబ్బు



అడుగుతా ఉంటే లేదా మనకి ఇంకా ఇక్కడ సరిపోవడం లేదు అంటే ఈ నెంబర్ కి కాల్ చేయండి మీకు మన వైద్యులు మిమ్మల్ని సంప్రదించి మీకు సరైన మార్గదర్శన చేసి మంచి ఆరోగ్యం సేవలు వచ్చేటట్టు చూస్తారని తెలియజేస్తున్నాను. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే తో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కళాశాల నుండి జడ్పీ హైస్కూల్ వరకు పాఠశాల కళాశాల విద్యార్థులు, జిల్లా అధికారులు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే కలెక్టర్ గారి ఇద్దరూ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు,ఈ ర్యాలీ రాజీవ్ సర్కిల్ చేరుకున్న అనంతరం మానవహారం నిర్వహించి అందరి చేత పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు,ఆర్డీఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారిని అన్నపూర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాఠశాలల కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని-విద్యార్థులు మంచి విద్యనభ్యసించి మంచి ప్రయోజకులు కావాలి... అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు




రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 20 : రోటరీ డిస్ట్రిక్ట్ 3150 లో సెప్టెంబర్ మాసం అక్షరాస్యత మాసం కావటం తో స్థానిక రైలు పేటలోని పార్కు దగ్గర ఉన్న మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ వారి మనవడు దర్శిక్ సాయి నందన్ సౌజన్యంతో శనివారం విద్యార్థులకు పరీక్ష అట్టలు, నోట్ పుస్తకములు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమునకు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని, తద్వారా స్కూలుకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు బాపట్ల కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. అదేవిధంగా కొత్త ఆంజనేయ



వారి ప్రసాద్ వారి మనవడు దర్శిక్ సాయి నందన్ ఇప్పటినుండే సేవా గుణం తో సేవ చేసే లక్ష్యంతో ముందుకు తీసుకు రావటాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ రోటరీ సభ్యులు బూర్లె రామసుబ్బారావు, జెవి కృష్ణారావు, మల్లికార్జున రావు, షేక్ మస్తాన్ వలి, స్కూల్ హెచ్ఎం లీలావతి, ఉపాధ్యాయులు రాజేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 20 : పొగాకు రైతులంతా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. పర్చూరు మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని గోదామును జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. నిల్వ చేసిన పొగాకు బేళ్లను ఆయన పరిశీలించారు. పొగాకు సాగుపై రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రానున్న సంవత్సరంలో సాగు చేయవద్దని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయరాదని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో రైతులంతా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. ఇప్పటివరకు రూ.92 కోట్లు విలువ చేసే 12,500 టన్నులు బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన పొగాకును 53 గోదాములలో నిల్వ చేశామన్నారు. ప్రస్తుతం నాలుగు గోదాముల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన వివరాల మేరకు 900 టన్నుల పొగాకును కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అనధికారికంగా సుమారు 30 వేల టన్నులు పొగాకు రైతులు వద్దనే ఉంటుందని ప్రాథమిక అంచనాలు వేశామన్నారు. రైతులను సంక్షోభం నుంచి బయటకు తీసుకురావాలంటే ప్రభుత్వ ప్రణాళిక మేరకు పంటల సాగు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బ్లాక్ బర్లీ తో ఎదురైనా సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇదే రకం పొగాకును సాగు చేయాలని, ఏవైనా కంపెనీలు రైతులను ఒత్తిడి చేస్తున్నాయా అంటూ ఆరా తీశారు. కంపెనీల మాటలు విని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకు బేళ్ల నిల్వలపై ఆరా తీశారు. జిల్లాలో గోదాములు చాలక పోతే ఇతర ప్రాంతాలకు వాటిని తరలించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. సి ఆర్ పి సాకుగా చూపి పొగాకుబేళ్లను వెనక్కి పంపుతున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, జిల్లా మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి రమేష్ బాబు, ఆర్డీవో పి.గ్లోరియా, ఉప కలెక్టర్ ఎస్ లవన్న, తదితరులు పాల్గొన్నారు.



# వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ మరియు భద్రతపై ప్రత్యేక శిక్షణ



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 20 : డి.ఆర్.సి సమావేశ మందిరం లో వయో వృద్ధుల సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల (ఎన్జీవోలు) ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పాల్గొని "వృద్ధాశ్రమాలు మరియు వృద్ధుల సంక్షేమానికి సేవలందిస్తున్న ఎన్జీవోలు మరింత సమర్థవంతంగా సేవలందించాలన్న ఉద్దేశంతో మాస్టర్ ట్రైనర్లకు ఈ శిక్షణ నిర్వహించబడుతోంది. వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, గౌరవం, మరియు



సముచిత సేవలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని హెరిటేజ్ ఫౌండేషన్–ప్రాంతీయ వనరుల మరియు శిక్షణా కేంద్రం (అర్.ఆర్.టి.సి) హైదరాబాద్ ఆధ్వర్యంలో ట్రైనర్ శ్రీ రవి గారు నిర్వహించారు. వృద్ధుల సంరక్షణకు సంబంధించి అనుసరించాల్సిన ఉత్తమ విధానాలు, ఆరోగ్యపరమైన నిపుణుల సూచనలు, ప్రథమ చికిత్స విషయాల్లో వినూత్న పరిజ్ఞానాన్ని అందించారు. జిల్లాలోని వివిధ వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని, తమ సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అనంతరంఈ శిక్షణలో పాల్గొన్న ట్రైనర్లకు పాటిస్పెషన్ బహుమతులను బహుకరించడమైనది.

# సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనమే ప్రాధాన్యం

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష



**విజయవాడ**

సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనమే ప్రాధాన్యం.ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే సుజనా చౌదరి పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో కలెక్టర్ లక్ష్మీశ ,పోలీస్ కమిషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈ ఓ శీనా నాయక్, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.గత ఏడాది కన్నా ఘనంగా ఈ యేడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన శీఘ్ర దర్శనం కల్పించే విధంగా ప్రణాళికలను రూపొంది స్తున్నామని తెలిపారు. త్రాగునీరు, బట్టర్ మిల్క్ , అన్నప్రసాదాలను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.వికలాంగులకు, దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు కల్పిస్తూ విఐపి ల కోసం ఉదయం రెండు గంటలు సాయంత్రం రెండు గంటలకు ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తున్నా మన్నారు.సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనం పొందేలా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతి ఒక్కరు సహకరించి దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి కోరారు.

# ఆధ్యాత్మిక మరియు ఆటవిడుపు కేంద్రంగా పవిత్ర సంగమం


## జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలు ప్రారంభించిన జంపాల సీతారామయ్య మరియు చెన్నుబోయిన చిట్టిబాబు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20,**



ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంఘం ఆధ్యాత్మిక కేంద్రంగా ఒకవైపు ఆటవిడుపు కేంద్రంగా ప్రత్యేకతను సంతరించుకుందని, జంపాల సీతారామయ్య చిట్టిబాబు అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,శనివారం నాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలను కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తో కలిసి ప్రారంభించారు జంపాల సీతారామయ్య. జెండా ఊపి స్కేటింగ్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.., ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక మంచి సంకల్పాలతో నదుల అనుసంధానం చేసి పవిత్ర సంగమాన్ని ఏర్పాటు చేశారని, ఈరోజు అందరికీ ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మరియు ఆటవిడుపు కు అనువుగా మారిందని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు ప్రాధాన్యత కల్పించాలని, క్రీడలతో పిల్లల్లో మానసిక శారీరక వికాసం ఏర్పడుతుందని అన్నారు.కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ.., జిల్లాస్థాయి పోటీలు నిర్వహించిన స్కేటింగ్ కోచ్ రామకృష్ణ అతని టీం ను అభినందించారు.కొండపల్లి మున్సిపాలిటీ తరఫున ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సిన అందిస్తామని తెలిపారు. పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్కేటింగ్ లాంటి క్రీడలతో శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు.స్కేటింగ్ కోచ్ రామకృష్ణ మాట్లాడుతూ 11 సంవత్సరాలు, 14 సంవత్సరాలు, 17 సంవత్సరాలు, 19 సంవత్సరాలు నాలుగు విభాగాలు, రెండు దశలలో పోటీలు నిర్వహించి విజేతులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. ప్రతి విభాగంలో మొదటి ద్వితీయ తృతీయ విజేతలను బాలురు మరియు బాలికలను వేరువేరుగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా నుండి వివిధ పాఠశాలలకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ టి లత, ఎల్ దుర్గా, ఉమ్మడి కృష్ణ డిస్ట్రిక్ట్ కోచ్ లు, టిడిపి నాయకులు పులి దాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవత్వానికి ప్రతిరూపం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, సెప్టెంబర్ 20, ...**

మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఒక విషాదకర సంఘటనలో ఆర్థిక సహాయం అందజేసి ప్రజల మనసులు గెలుచుకున్నారు. నందిగామ మండలం కంచల గ్రామానికి చెందిన రామిరెడ్డి వివేక్, ప్యాంక్రియాటైటిస్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో 42 రోజుల పాటు చికిత్స పొందారు. ఈ చికిత్సకు సుమారు 36 లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ, ఫలితం లేకుండా వివేక్ మృతి చెందడం జరిగింది.ఈ విషాదకర విషయాన్ని వివేక్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తండ్రి కొండలరావు మరియు స్థానిక నాయకులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణ స్పందనతో ఆమె తన సిఫారసు లేఖతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఫలితంగా, శనివారం నాడు ఆమె కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో వివేక్ తండ్రి కొండలరావు కి 9,14,683 రూపాయల చెక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తంగిరాల సౌమ్య , “కూటమి ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వం. ఇటువంటి ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని అన్నారు.మరోవైపు, రామిరెడ్డి కొండలరావు భావోద్వేగంతో స్పందిస్తూ, “ఆజన్మాంతం కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాము. ఇటువంటి విపత్కర పరిస్థితిలో ఇంతటి ఆర్థిక సహాయం అందజేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకి హృదయపూర్వక ధన్యవాదాలు” అని తెలిపారు.ఈ సంఘటన ప్రభుత్వం ప్రజలకు ఎంత దగ్గరగా ఉందో చూపిస్తోంది. తంగిరాల సౌమ్య మానవత్వపూరిత చర్యలు స్థానికుల మధ్య ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నేతలతో కలసి నందిగామ మండలం చందాపురం గ్రామానికి చెందిన ఉన్నం నారాయణ కి 2,17,200 రూపాయల చెక్కు మరియు నందిగామ కు చెందిన అనూషకు 72,748 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం నిర్వహించిన ధర్నా విజయవంతం

**ఇబ్రహీంపట్నం,**





తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం (కె -215) ఇచ్చిన కార్యాచరణలో భాగంగా, వి టి పి ఎస్, 3వ పాత గేటు ఎకౌంట్ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ జెన్కో ప్లాంట్లలో తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘమూలన్నీ కలసి విజయవంతంగా చేయడం జరిగినది. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ప్లాంట్ నందు తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంగం అధ్యక్షులు స్వతంత్ర కుమార్ దర్శనపు కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ.., ఏపీ జెన్కోలో 1998వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య వయసుతో సంబంధం లేకుండా కాంట్రాక్ట్ కార్మికులందరినీ 33 కోర్ ఆక్టివిటీ లొకేషన్స్ వాసుదేవన్ కమిషన్ ద్వారా గుర్తించి సంస్థలో పనిచేస్తున్న వారి అందరిని పర్మనెంట్ చేసినారు.ఆనాడు జెన్కో ప్లాంట్లో మానవ వనరుల శక్తి మీద ఆధారపడి విద్యుత్తు ఉత్పత్తి చేయడం జరిగినది అందులో భాగంగానే కోల్ ప్లాంట్లో బాయిలర్ల వద్ద మిల్స్ వద్ద టర్బయిన్లో వివిధ లొకేషన్ లో పనిచేసే వారి శారీరిక దారుఢ్యాన్ని బట్టి నియామకాలు జరిపి వారి మానవ శక్తితో విద్యుత్ ఉత్పత్తి జరిగి అనేక అవార్డులు అందుకున్న ఏపీ జెన్కో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాంటాక్ట్ కార్మికులను చేసినారు. ఆనాటి నుండి ఈనాటి వరకు అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులకు ఏ ప్రభుత్వము న్యాయం చేయలేదని తెలియజేసినారు. నేడు కాంట్రాక్ట్ కార్మికులందరూ సమైక్యంగా ఉద్యమాన్ని నిర్మించుకుంటూ వారి భవిష్యత్తు కోసం పోరాటం తీవ్ర రూపంలోకి తీసుకెళుతున్న క్రమంలో గతంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు కార్మిక బంధు నారా చంద్రబాబు నాయుడు గారు కార్మికులకు చేసిన కొన్ని ప్రయోజనాలను గురించి నెమరు వేసుకుంటూ 2015 వ సంవత్సరంలో 15% ఐఆర్ ఇచ్చి రాష్ట్ర బైఫర్కేషన్ అనంతరం కాంట్రాక్ట్ కార్మికులకు 110% వేతనాలను పెంచి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపి మరల 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి ఇన్సెంటు ?500, 800, 1000 రూపాయలు ఇచ్చి కాంట్రాక్ట్ కార్మికులను ఆదుకొనినారు. తర్వాత ప్రభుత్వము వేతనాలు పెంచకపోగా ఉన్న వేతనాల జీవోలను మార్చి ఇన్సెంటును రద్దుచేసి కార్మికులకు తీరని ద్రోహం చేసి కార్మికులకు ఇచ్చిన మాట తప్పిన గత ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర మనః శోభకు గురిచేసినార. అందుకే తెల్లకావున కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాల సమస్యలైన మా ప్రధాన డిమాండ్ సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి లేరుగా వేతనాలు చెల్లించాలి అని కార్మికులు నిన దించినారు డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ప్లాంటు నిర్మాణమునకు భూములు ఇచ్చిన కార్మికులకు స్పెషల్ అలవెన్సు 5000 రూపాయలు మరియు స్కిల్ వేతనాలు ఇవ్వాలని, 2014 పిఆర్సి ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనాలలో 16 నెలల అరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఏఎంసీలలో మరియు పీస్ రేటు కార్మికులుగా పనిచేయుచున్న వారిని సిఎల్ గా గుర్తించాలని, గ్రేడ్ లను అప్గ్రేడ్ చేయాలని 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి ఇన్సెంట్ తిరిగి ఇవ్వాలని పలు డిమాండ్ల మీద ఈరోజు చేసిన కార్యక్రమం విజయవంతంగా జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వతంత్ర కుమార్ దర్శనపు, ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకునూరి రత్నశేఖర్, కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ జాన్ షరీఫ్, కోశాధికారి జొన్నలగడ్డ రాజేష్ ప్రచార కార్యదర్శి ఎల్వి సురేంద్ర రాజు, కార్యదర్శి అప్పారావు ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, వాసుదేవరావు గరిమెళ్ళ స్వామి, కైలే విజయ్ కుమార్, శంకర్ తదితర నాయకులు మరియు కార్మికులు పాల్గొనినారు. ఈ సందర్భంగా రేపు జరగబోయే గేట్ మీటింగ్ కార్యక్రమము ఉదయం 8.00 గంటల 30 నిమిషాలకు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలి అని కార్మికుల ఉద్దేశించి తెలియజేయడమైనది.

# అవనిగడ్డలో ఘనంగా కృష్ణారావు శత జయంతి వేడుకలు

## అవనిగడ్డ మండల శ్రీ కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నివాళులు



అవనిగడ్డ: ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు అవనిగడ్డలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అవనిగడ్డ వంతెన సెంటరులోని ఎంవీ కృష్ణారావు విగ్రహానికి అవనిగడ్డ మండల శ్రీ కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాకలపాటి వెంకట నాంచారయ్య, ప్రధాన కార్యదర్శి వేములపల్లి రామబ్రహ్మం, ట్రెజరర్ ప్రభగిరి శంకరరావు, జిల్లా ఉప కార్యదర్శి పాకలపాటి రామచంద్రరావు, కమిటీ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీక్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), అన్నపరెడ్డి వెంకటస్వామి, మండలి రామ్మోహనరావు, అన్నపరెడ్డి రామదాసు, లుక్కా శ్రీను, మండలి శివప్రసాద్, షేక్ మొగల్ మురాద్ బేగ్, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, ముళ్లపూడి శ్రీను, చందన నరసింహారావు, మాదివాడ రాము, మైలా హరిబాబు, గరికపాటి శ్రీను, శోభిల ఏడుకొండలు, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



# ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకం కచ్చితంగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలి



మచిలీపట్నం సెప్టెంబర్ 20: ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకం కచ్చితంగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం నుండి సైక్లతాన్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా సైకిల్ తొక్కుతూ ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీ రహదారులు భవనాలు అతిథి గృహం, పరాసుపేట, చిలకలపూడి మీదుగా మంగినపూడి బీచ్ చేరుకున్నది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి వచ్చే అక్టోబర్ నెల 2 వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ నుండి మంగినపూడి బీచ్ వరకు సైక్లోసాన్ కార్యక్రమాన్ని చేపట్టి స్వచ్ఛత గురించి అవగాహన కల్పిస్తూ మంగినపూడి బీచ్ లో తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవంగా పాటించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు.ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకాన్ని కచ్చితంగా తగ్గించి రానున్న పర్యావరణ ముప్పును నివారించాలన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులు, విద్యార్థులు కలిసి మంగినపూడి బీచ్ లో చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ డిఎస్డివో ఝాన్సీ లక్ష్మి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్ పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వారికి ఇంటి వద్దే ప్రభుత్వ వైద్య సేవలు.. మెడికల్ టెస్టులు, మందుల పంపిణీ




హైదరాబాద్: కార్మిక రాజ్య బీమా సంస్థ కార్మికుల కోసం ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా 40 ఏళ్లు పైబడిన కార్మికులకు, 60 ఏళ్లు పైబడిన వారి కుటుంబ సభ్యులకు ఇంటి వద్దే వైద్య సేవలు అందిస్తారు. హైదరాబాద్ పరిధిలోని కార్మికులు '%ూూూ%o' యాప్ ద్వారా ఈ సేవలను పొందవచ్చు, తద్వారా సమయం ఆదా అవుతుంది.కార్మికరాజ్య బీమా సంస్థ తమ పరిధిలోకి వచ్చే కార్మికుల కోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇంటివద్దే వైద్యసేవలను అందిస్తూ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. హైదరాబాద్ నగరానికి 50 కిలోమీటర్ల పరిధిలో నివసించే కార్మికులు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. 40 ఏళ్లు పైబడిన బీమా కార్మికుల వార్షిక ఆరోగ్య పరీక్షలు ఇంటివద్దే అందుబాటులో ఉన్నాయి. 60 ఏళ్లు పైబడిన ఆధారపడిన కుటుంబ సభ్యులకు వైద్యుల సిఫార్సుల మేరకు వీరికి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సేవలు పొందడానికి, కార్మికుల ప్రస్తుత చిరునామా ఈఎస్ఐసీ పోర్టల్‌లో కచ్చితంగా నమోదై ఉండాలి. చిరునామాలో మార్పులు ఉంటే వెంటనే అప్‌డేట్ చేసుకోవాలి.వైద్యుల సిఫార్సులతో సంబంధం లేకుండా 40 ఏళ్లు పైబడిన కార్మికులకు వార్షిక ఆరోగ్య పరీక్షలు చేస్తారు. వీటిలో సాధారణంగా హెచ్‌బీఏ1సీ, యూరియా, క్రియాటినైన్, ఎల్ఎఫ్‌టీ, లిపిడ్ ప్రొఫైల్, ఎలక్ట్రోలైట్స్, సీబీపీ వంటి పరీక్షలు ఉంటాయి. ఈఎస్ఐసీ వైద్యులు సూచించినట్లయితే.. థైరాయిడ్, బ్లడ్‌గ్రూపింగ్, యూరిన్, హెచ్‌బీఎస్ఏజీ, టైఫాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు. పరీక్షలు పూర్తయ్యాక, మందులను కూడా ఇంటికే పంపిస్తారు." (ఆస్క్ యాన్ అపాయింట్‌మెంట్) యాప్‌ను ఆండ్రాయిడ్ లేదా ఐవోఎస్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌లో, మీ ఐపీ నంబర్‌ను నమోదు చేస్తే, ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేయగానే, కార్మికుడి వివరాలు కనిపిస్తాయి. 'హోమ్ శాంపిల్' ఆప్షన్‌ను ఎంచుకుని, మీకు కావాల్సిన తేదీని బుక్ చేసుకోవచ్చు. వైద్య పరీక్షల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లు మీ ఇంటికి వచ్చి శాంపిల్స్ సేకరిస్తారు. అలాగే.. ఈఎస్ఐసీలో వైద్యుల అపాయింట్‌మెంట్ కోసం కూడా ఈ యాప్ ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల ఓపీలో గంటల తరబడి వరుసలో నిలబడాల్సిన అవసరం ఉండదు.తెలంగాణలో దాదాపు 18 లక్షల మంది కార్మికులు ఈఎస్ఐసీ పరిధిలో ఉన్నారు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 60 లక్షల మందికి పైగా ఉన్నారు. వీరిలో సగానికి పైగా కుటుంబాలు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే నివసిస్తున్నాయి. ఇంటివద్దే వైద్యసేవలు అందించడం ద్వారా కార్మికులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా.. ఆరోగ్య సంరక్షణ మరింత సులభమవుతుంది. ఈ ప్రత్యేక కార్యక్రమం కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని వైద్యాధికారులు చెబుతున్నారు.

## కొత్త ఆటోల కొనుగోలు.. గుడ్‌న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్



హైదరాబాద్: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఆటో కొనుగోలుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పర్మిట్ల గడువును మరో నెల పొడిగించింది. జీఎస్టీ తగ్గడంతో ఆటోల ధరలు దిగిరానున్నాయి. రెండు దశాబ్దాల తర్వాత పర్మిట్లు ఇవ్వడంతో భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే గడువును మరో నెల పొడిగించారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కొత్తగా ఆటోలు కొనుగోలు చేసేవారికి గుడ్‌న్యూస్. ఆటోల కొనుగోలుకు ప్రభుత్వం మరో నెల రోజుల గడువును పొడిగించింది. ఈ విషయాన్ని రవాణాశాఖ సంయుక్త కమిషనర్ సి.రమేష్ శుక్రవారం ప్రకటించారు. గతంలో ప్రభుత్వం జీవో నం.263 ప్రకారం 65 వేల ఎలక్ట్రిక్, ఎల్‌పీజీ, సీఎన్‌జీ, రెట్రో ఫిట్టింగ్ ఆటోలకు పర్మిట్లు ఇచ్చేందుకు అవకాశం కల్పించింది.కంపెనీలు నిర్ణీత సమయంలో ఆటోలను సరఫరా చేయలేకపోవడం, అలాగే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వంటి కారణాల వల్ల మరిన్ని రోజులు గడువు పొడిగించాలని ఆటో డ్రైవర్ల సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. ఇప్పటి వరకు వివిధ రకాల ఆటోల కోసం 19 వేల దరఖాస్తులు రాగా.. వాటిలో 18 వేల దరఖాస్తులను అధికారులు మంజూరు చేశారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆటోలకు పర్మిట్లు ఇవ్వడంతో ఈ ప్రక్రియకు భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, కొంతమంది దళారులు ఒక్కో వాహనానికి రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ నెల 22 నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 అమల్లోకి వస్తుంది. దీని ప్రకారం ఆటోల ధరలు గణనీయంగా తగ్గుతాయి. గతంలో 28 శాతం ఉన్న జీఎస్టీ ఇప్పుడు 18 శాతానికి తగ్గనుంది. దీని వల్ల ఒక్కో ఆటో ధర కనీసం రూ.30 వేల వరకు తగ్గుతుందని అంచనా. ఈ నిర్ణయం ఆటోలు కొనుగోలు చేయాలనుకునే వారికి నిజంగా ఒక గుడ్‌న్యూస్. జీఎస్టీ తగ్గింపుపై ఆటో డ్రైవర్ల యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బందారపు వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు.ఈ గడువు పొడిగింపుతో పాటు, జీఎస్టీ తగ్గింపు ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఎంతో ఊరట కలిగించనుంది. కొత్త ఆటో కొనుగోలుకు ఎదురుచూస్తున్న వారికి ఈ నిర్ణయం ఉపశమనంగా మారింది. ఒకవైపు గడువు పొడిగించి, మరోవైపు ధరలు తగ్గించడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేశాయి.

## తెలంగాణలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు.. భారీగా తొలగింపులు.. నియామకాలు..?



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలపై కఠినంగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వంలో ఇష్టానుసా రంగా జరిగిన నియామకాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, ఎక్కడ అవసరమో, ఎక్కడ అనవసరమో గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ బాధ్యతను రిటైర్డ్ ఐఏఎస్ శాంతికుమారి నేతృత్వంలోని ఒక కమిటీకి అప్పగించారు. ఈ కమిటీ వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను, ఆర్థిక శాఖ అనుమతులను, పనిభారాన్ని పరిశీలించి, ఎక్కడ పొరుగు సేవలు అవసరమో నివేదిక సమర్పించనుంది.తెలంగాణ రాష్ట్రంలో సిబ్బంది నియామకాల విషయంలో స్పష్టతనిచ్చారు సీఎం రేవంత్ రెడ్డి . అవసరమైన చోట మాత్రమే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడ సిబ్బంది అవసరం ఉందో, ఎక్కడ అనవసరమో నిర్ణయించే బాధ్యతను పూర్తిగా అధికారులకే అప్పగించారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వం ఎటువంటి జోక్యం చేసుకోదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో నియామకాలు అవసరానికి మించి జరిగాయనే ఆరోపణలు రావడంతో, పరిస్థితిని సమీక్షించేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శాంతికుమారి కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీతో ఇటీవల జరిగిన సమావేశంలో... "ఎవరిని తొలగించమని నేను చెప్పను, ఎవరిని నియమించమని కూడా చెప్పను. అవసరాన్ని మీరు గుర్తించాలి" అని సీఎం రేవంత్ సూచించినట్లు సమాచారం.ఈ దిశగా శాంతికుమారి కమిటీ విభాగాల వారీగా డేటాను సేకరిస్తోంది. ఇప్పటి వరకు ఎన్ని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారు? ఆధార్, బ్యాంక్ వివరాలు సిస్టంలో నమోదు చేశారా? వంటి అంశాలపై నివేదిక తయారు చేస్తోంది. గతంలో జరిగిన అవినీతి ఆరోపణలు ఈ చర్యలకు కారణమయ్యాయి. ఒకే వ్యక్తి పేరుతో రెండు మూడు కార్యాలయాల్లో జీతాలు తీసుకోవడం, హాజరు కాకుండా వేతనాలు పొందడం, కొన్ని శాఖల్లో అవసరం లేకుండా సిబ్బంది పెరగడం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయి. దీనికి అడ్డుకట్ట వేయడం, భవిష్యత్‌లో నియామకాలలో పారదర్శకతను తీసుకురావడం లక్ష్యంగా సీఎం చర్యలు ప్రారంభమయ్యాయి.ఈ నివేదిక ఆధారంగా ఏ శాఖల్లో నిజమైన ఉద్యోగులు ఎంత అవసరం ఉందో గుర్తించి, సిబ్బంది నియామకాలను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గడమే కాకుండా, ప్రజలకు అవసరమైన చోట తగిన సేవలు అందే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా.. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీని ద్వారా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలు ప్రభుత్వానికి ఇంకా అవసరం అనే సంకేతాలను ఇస్తుంది.

## మహిళా సంఘాలకు గుడ్ న్యూస్.. మంత్రి సీతక్క కీలక ప్రకటన



హైదరాబాద్: మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికం నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నామని.. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. హైటెక్ సిటీలో 'సరస్ మేళా'ను ప్రారంభించిన ఆమె.. మహిళా సంఘాలకు మరిన్ని వ్యాపార అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. హైదరాబాద్ హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్ 'లో 'సరస్ మేళా'ను ప్రారంభించిన ఆమె.. 'ఇందిరా మహిళా శక్తి' పథకం ద్వారా పేదరికాన్ని సమూలంగా నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు.సరస్ మేళాలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. హైటెక్ సిటీ వంటి విలువైన స్థలాన్ని గ్రామీణ మహిళల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.ప్రతి మహిళను కోటీశ్వరురాలిగా మార్చడమే తమ లక్ష్యమని.. ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. తీసుకున్న రుణాలను మహిళలు 98 శాతం తిరిగి చెల్లిస్తున్నారని ఇది బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరించడానికి కారణమని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలతో మొదలైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లోకి అడుగుపెడుతోందని.. నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడిపి ఆరు నెలల్లో రూ. 13.7 లక్షల ఆదాయం సంపాదించిందని ఉదాహరణగా చెప్పారు.సోలార్ పవర్ ప్రాజెక్టులతో సహా మరిన్ని వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని మంత్రి వెల్లడించారు. మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలనే తమ ప్రధాన లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. మహిళలకు గుడ్‌న్యూస్ చెబుతూ.. హైదరాబాద్ నగరంలో మరిన్ని ప్రదేశాలను కూడా ఇలాంటి ప్రదర్శనలకు కేటాయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సులభంగా రుణాలు అందించిన బ్యాంకర్లను ఆమె సన్మానించారు. ఈ సరస్ మేళా ఈ నెల 29 వరకు కొనసాగుతుంది. ఇందులో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల చేతి వృత్తుల ఉత్పత్తులు, వంటకాలు, సహజ సిద్ధమైన వస్తువులు అందుబాటులో ఉంటాయి.

## 'నేను అదే చేస్తున్నా..' కొత్త పార్టీ ఏర్పాటుపై కవిత ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక కామెంట్స్ చేశారు. తనతో చాలా మంది నేతలు టచ్‌లో ఉన్నారని అన్నారు. కేసీఆర్ కూడా పార్టీ పెట్టే ముందు వందల మందితో చర్చించారని.. తాను కూడా అదే పని చేస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ సహా ఏ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని అన్నారు. ప్రస్తుతం ఫ్రీ బర్డ్‌లా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సమస్య తన మనసుకు దగ్గరైందని.. ఏ వర్గానికో కాకుండా ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నానని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెట్టనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆమె తన పార్టీ అభ్యర్థిని కూడా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఆ దిశగా కసరత్తు జరుగుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అభ్యర్థి కూడా ఖరారైనట్లు టాక్. ఈ నేపథ్యంలో కొత్త పార్టీ ఏర్పాటుపై కవిత కీలక కామెంట్స్ చేశారు. ఇవాళ మీడియాతో చిట్?చాట్‌గా మాట్లాడిన ఆమె.. తనకు ఏ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని అన్నారు.'నేను ఇప్పుడు ఫ్రీ బర్డ్.. నాకు అన్ని ద్వారాలా తెరిచే ఉన్నాయి. చాలా మంది పెద్దలు నన్ను వచ్చి కలుస్తున్నారు. నాతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్టు చాలా పెద్దది. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేను. టీఆర్ఎస్ పార్టీ పెట్టే ముందు కేసీఆర్ గారు వందల మంది మేధావులతో కలిసి చర్చించారు. నేను కూడా అదే చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన మాత్రం లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నాకు ఫోన్ చేయలేదు. నేను ఎవర్ని అప్రోచ్ కాలేదు.. సీఎం రేవంత్ నా పేరు ఎందుకు తీసుకున్నారో తెలియదు. ముఖ్యమంత్రే కాంగ్రెస్ పార్టీ వీడి వెళ్లిపోతున్నారమో.ఓ వర్గం కోసం కాదు ప్రజలందరి కోసం పని చేయాలని అనుకుంటున్నా. బీసీ రిజర్వేషన్ల సమస్య నా మనసుకు దగ్గరైంది. ఇరిగేషన్ శాఖ విషయంలో 2016లోనే నేను కేటీఆర్ గారిని అలెర్ట్ చేశా. కాళేశ్వరంలో ప్రాజెక్టు నిర్ణయం మొత్తం కేసీఆర్‌దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్ ఎదుట చెప్పారు. హరీష్ రావుపై కాళేశ్వరం విషయంలో తప్పు.. మరో విషయంలో కోపం లేదు.' అని కవిత ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ఇక అంతకు ముందు మీడియాతో మాట్లాడిన ఆమె.. గ్రూప్ 1 అంశంలో రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డారు. గ్రూప్ 1 పరీక్షల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ హైకోర్టు డివిజన్ బెంచ్, సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో భవిష్యత్తులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లు ఆగిపోతాయనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందని ఆమె ఆరోపించారు. అదే సమయంలో, బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ.. ప్రభుత్వం ఆ విషయంపై సుప్రీం కోర్టుకు వెళ్లడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కవిత విమర్శించారు. నిరుద్యోగులు, విద్యార్థులకు సంబంధించిన కీలక అంశాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజలకు దసరా పండగ కానుక.. పాల ధరలు తగ్గాయి.. నెయ్యి, పన్నీర్, వెన్న ధరలు తగ్గింపు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది నిజంగా శుభవార్త! రాష్ట్రంలో పాల ధరలు దిగిరానున్నాయి. సంగం, విజయ డెయిరీలు లీటరు పాలపై రూ.5 వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. పన్నీర్, వెన్న, నెయ్యి వంటి ఇతర పాల ఉత్పత్తుల ధరలను కూడా తగ్గిస్తున్నట్లు ఆయా డెయిరీలు ప్రకటించాయి. జీఎస్టీ తగ్గింపు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈ నెల 22 నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని డెయిరీల ఛైర్మన్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త.. రాష్ట్రంలో పాలు, పాల ఉత్పత్తుల ధరలు తగ్గాయి. ఈ మేరకు సంగం డెయిరీ, విజయ డెయిరీలు ధరలు తగ్గించాయి.. జీఎస్టీ తగ్గడంతో డెయిరీలో ధరల్ని తగ్గించాయి. ఈ మేరకు విజయ డెయిరీ లీటరు పాలపై రూ.5 వరకు తగ్గించింది. పన్నీర్, వెన్న, నెయ్యి ధరలను కూడా తగ్గించింది. సంగం డెయిరీ కూడా పాల ఉత్పత్తుల ధరలను తగ్గించింది. ఈ తగ్గింపు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తుంది.కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పాలు, పాల ఉత్పత్తుల తగ్గిన ధరలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. విజయ డెయిరీ (టెట్రా) పాల ధర లీటరుకు రూ.5 తగ్గింది. పన్నీర్ కిలోపై రూ.20, వెన్న కిలోపై రూ.30, నెయ్యి కిలోపై రూ.30 తగ్గించినట్లు చెప్పారు. ఫ్లేవర్డ్ మిల్క్ లీటరుపై కూడా రూ.5 వరకు తగ్గించారు. ఈ తగ్గిన ధరలు ఈ నెల 22 నుంచి విజయ డైరీ పాల ఉత్పత్తుల కేంద్రాల్లో అమల్లోకి వస్తాయని తెలిపారు.సంగం డెయిరీ ఎండీ గోపాలకృష్ణన్ కూడా ధరల తగ్గింపు వివరాలు వెల్లడించారు. యూహెచ్‌టీ పాలు లీటరుపై రూ.2 తగ్గింది. పన్నీర్ కిలోపై రూ.15, నెయ్యి కిలోపై రూ.30, వెన్న కిలోపై రూ.30 తగ్గించారు. మిల్క్ షేక్‌ల ధర లీటరుకు రూ.5 తగ్గింది. బేకరీ ఉత్పత్తుల ధర కిలోపై రూ.20 వరకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ ధరల తగ్గింపు ఈ నెల 22 నుంచి అన్ని సంగం డెయిరీ పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాల్లో అమల్లోకి వస్తుంది అన్నారు. అయితే మరికొన్ని డెయిరీల పాలు, పాల ఉత్పత్తులు కూడా తగ్గించారు.. మరికొన్ని డెయిరీలు తగ్గింపుపై ప్రకటన చేయాల్సి ఉంది. మొత్తం మీద జీఎస్టీ తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో సామాన్యులకు ఊరట దక్కిందనే చెప్పాలి. పాలు, పాల ఉత్పత్తులు మాత్రమే కాదు మరికొన్ని వస్తువులపై కూడా జీఎస్టీ ధరల్ని తగ్గించిన సంగతి తెలిసిందే.

# జీఎస్టీ తగ్గిందని సంబరపడకోయ్

## తెలంగాణలో కొత్త వాహనాలపై భారీగా పన్ను విధింపు?



హైదరాబాద్: మొన్నీ మధ్యే వాహనాలపై జీఎస్టీ భారీగా తగ్గింది. ఫలితంగా స్కూటర్ల దగ్గరి నుంచి కార్ల వరకూ రేట్లు భారీగా తగ్గాయి. ఒక్కో కారు దాని రేంజ్ ను బట్టి గరిష్టంగా లక్షన్నర రూపాయల వరకు రేట్లు తగ్గాయి. దీనికి అనుగుణంగా కార్ మేకింగ్ కంపెనీలు మారుతి సుజుకి, హ్యుండాయ్, మహీంద్ర కంపెనీలు తమ రేట్లను సవరించాయి కూడా. ఈ నెల 22వ తేదీ నుంచి ఈ తగ్గించిన జీఎస్టీ అమలులోకి రానుంది. ఫలితంగా.. ఈ దసరా- దీపావళి సీజన్ లో వాహనాల రేట్లు భారీగా పెరగొచ్చనే అంచనాలు ఉన్నాయి.దీన్ని సొమ్ము చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. కొత్త వాహనాలపై ప్రత్యేకంగా అదనపు సెస్ విధించాలని ప్రతిపాదించింది. రోడ్ సేఫ్టీ పేరుతో ఈ సెస్ భారం కొనుగోలుదారులపై మోపబోతోంది. వాహన బీమా, రిజిస్ట్రేషన్ సమయంలో వాటికి చెల్లించాల్సిన లైఫ్ ట్యాక్స్ తో పాటు కొత్తగా ఈ రోడ్ సేఫ్టీ సెస్ కూడా వారి నెత్తిన పడనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెబుతున్నారు.వాహనం రేంజ్ ను బట్టి 2,000 మొదలుకుని 10,000 రూపాయల వరకు రోడ్డు భద్రత సెస్ ఉండొచ్చని తెలుస్తోంది. ఈ అదనపు సెస్ రూపంలో సంవత్సరానికి 270 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. వ్యక్తిగత, వాణిజ్య వాహనాలు.. అంటే అన్ని రకాల కార్లు, మినీ టెంపోలు, పికప్ వెహికల్స్ వంటి వాహనాలపై ఈ సెస్ భారం పడబోతోంది. చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో వినియోగించే వాహనాలకు దీని నుంచి మినహాయింపు ఉంటుందని చెబుతున్నారు. అలాగే- ఆటోలపైనా సెస్ భారం ఉండదని అంటున్నారు.అదనపు సెస్ రూపంలో వచ్చిన మొత్తాన్ని రోడ్ సేఫ్టీ చర్యలకు వినియోగించాలనేది ప్రభుత్వం ఆలోచన. మరింత విస్తారంగా రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం, వీటిపై డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం, అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయడం, రోడ్ల మరమ్మతులు, డివైడర్స్ నిర్మాణం, తరచూ వాహన ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ వంటి ప్రదేశాల్లో రిఫ్లెక్టింగ్ పెయింట్ వాడటం.. వంటి చర్యలకు అయ్యే ఖర్చును ఈ సెస్ ద్వారా వచ్చే మొత్తం నుంచి ప్రభుత్వం భరిస్తుంది.

# రాజీనామాలు చేద్దాం, ఉప ఎన్నికలకు వెళ్దాం



అమరావతి :మాజీ సీఎం జగన్ సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలను తమ కు అనుకూలంగా మలచుకునే వ్యూహాలను అమలు చేస్తున్నారు. దసరా తరువాత రాజకీయంగా కీలక కార్యాచరణ అమలు చేసేందుకు సిద్దం అవుతున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలకు జగన్ అండ్ టీం గైర్హాజరు అయింది. అటు మెడికల్ కాలేజీల పైన పోరాటం తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ఇదే సమయంలో రాజీనామాలు.. ఉప ఎన్నికల పైన జగన్ ఆలోచన చేస్తున్నారు. కీలక ప్రకటన దిశగా సమాయత్తం అవుతున్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రజల్లోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో తమకు ప్రతిపక్ష హోదా లేకపోయినా.. సభలో మాట్లాడేందుకు తగిన సమయం ఇస్తే సమావేశాల కు హాజరయ్యేందుకు సిద్దమని స్పష్టం చేసారు. పార్టీ ఎమ్మెల్యేలు ఎవరైనా సమావేశాలకు హాజరు కావాలని భావిస్తే తాను ఆపనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలతో పాటుగా సభకు వెళ్లేందుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిద్దంగా ఉంటే.. అందరూ కలిసి వెళ్లాలని సూచించారు.ఇదే సమయంలో సభకు రాని ఎమ్మెల్యేల పైన చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు పదే పదే చేస్తున్న ప్రస్తావన పైన జగన్ సీరియస్ గా స్పందించారు. అసెంబ్లీకి రాకుంటే అనర్హత వేటు వేస్తే వేసుకోనివ్వాలని జగన్ వ్యాఖ్యానించారు. ఆయన అన్నారు. అవసరమైతే ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరం రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్దామని జగన్ తేల్చి చెప్పారు.తాము ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ సమావేశాలకు వస్తామని చెప్పలేదని, తాము ప్రజా మస్యలను ప్రస్తావించడానికి తగిన సమయం ఇస్తామని అధికారపార్టీ నుంచి స్పష్టమైన హామీ రాలేదన్నారు. సభ్యుల బలం చూపెట్టి చర్చలను పక్కదారి పట్టిస్తే ఎలా అని జగన్ ప్రశ్నించారు.ఎవరికైనా అసెంబ్లీకి వెళ్లాలనుకుంటే వెళ్లవచ్చని, తనకు అభ్యంతరం లేదని,వెళ్లి అభాసుపాలు కావద్దనే తన అభిప్రాయమని జగన్ అన్నారు. అదే సమయంలో మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం తాజాగా నాలుగు కాలేజీల కోసం పీపీపీ విధానంలో టెండర్లు ఆహ్వానించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైసీపీ నిరసనలకు పిలుపు ఇచ్చింది. కాగా, టెండర్లకు వచ్చే స్పందన.. ప్రభుత్వ భవిష్యత్ అడుగులకు అనుగుణంగా రాష్ట్ర స్థాయి ధర్నాకు జగన్ సిద్దం అవుతున్నారు. చివరి అస్త్రంగా ఎమ్మెల్యేల రాజీనామాలు ఈ అంశంలో చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన జగన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతుందని భావిస్తున్నారు. దీంతో, దసరా తరువాత రాజీనామాల విషయంలో జగన్ సంచలన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఉల్లి రైతులకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్..



అమరావతి :ఉల్లి రైతులను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హెక్టారుకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇందులో కేంద్రం నుంచి రూ.17,500.. రాష్ట్రం తరపున రూ.32,500 ఇవ్వనున్నారు. మొత్తంగా రైతుల భారం తగ్గించే దిశగా ఈ చర్యను ప్రభుత్వం ముందుకు తెచ్చింది. దీంతో సీఎం చంద్రబాబు నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.కాగా కొన్నాళ్లుగా మార్కెట్‌లో ఉల్లి ధరలు బార్లాగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. కిలోకు వచ్చిన ధర కనీసం ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులకూ సరిపోని స్థితి ఏర్పడింది. దీంతో అనేక ప్రాంతాల్లో రైతులు ఉల్లిని రోడ్డుపై పారబోసే పరిస్థితులు వచ్చాయి. పంట పండించినా నష్టమే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి ఆర్థిక చేయూత ఇవ్వాలని నిర్ణయించింది. హెక్టారుకు రూ.50 వేలు అందించడం వల్ల కనీసం రైతులు పెట్టుబడులు తిరిగి తెచ్చుకునే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇది ఉల్లి పండించే రైతులకు తాత్కాలిక ఉపశమనం కలిగిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.మరోవైపు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా.. ఉల్లికి కనీస మద్దతు ధర ఖరారు చేయడం.. మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను పెంచడం వంటి చర్యలపై కూడా చర్చలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వ్యవసాయ విధానాల్లో మార్పులు తీసుకురావాలని సంకేతాలు ఇస్తున్నారు.

# ఆమె నక్కతోక తొక్కింది... పొలంలో వారంలోనే 8 వజ్రాల పంట పండింది

అమరావతి : అదృష్టం ఎప్పుడు, ఎవరిని, ఎలా వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. దరిద్రమైనా అంతే అనుకోండి. అదృష్టం కలిసి వస్తే బంటు కూడా రాజు అవుతాడు. దేశాన్ని ఏలేస్తాడు. చాలామంది కష్టపడి సాధించారు అని చెప్పుకున్నా, వారికి అదృష్టం కూడా అనుకూలించింది అనేది ప్రతి ఒక్కరు ఒప్పుకుని తీరాల్సిన అంశం. ఈ భూమ్మీద కష్టపడి పనిచేసే వాళ్లు ఎంతమంది ఉన్నా, మంచి గుర్తింపు మాత్రం అదృష్టవంతులకే వస్తుంది.లక్కుంటే అడుక్కుతినే వాడు కూడా కోటీశ్వరుడు అవుతాడు.ఎందుకు చెబుతున్నాము అంటే ఇటువంటి అదృష్టమే ఒక పేద మహిళను వరించింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహిళను వారం రోజుల్లోనే లక్ష్మీదేవి తలుపు తట్టి మరీ పిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పన్నా జిల్లాలో సాధారణ రైతు కుటుంబం తలరాతను మార్చేశాయి ఆమె పంట పొలంలో దొరికిన వజ్రాలు.వారం రోజుల వ్యవధిలోనే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 విలువైన వజ్రాలు ఆమెకు దొరికాయి. పన్నా పట్టణానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలోని బద్గడి ఖుర్ద్ గ్రామంలో రచనా గోల్దార్, ఆమె భర్త రాధారమణ గోల్దార్ గ్రామంలో సొంత భూమి ఉంది. ఈ భూమిలో వీరు వజ్రాల అన్వేషణకు అనుమతులు పొందారు. తవ్వకాలు ప్రారంభించిన వారం రోజుల్లోనే వీరికి ఎనిమిది వజ్రాలు దొరికాయి.వీరికి దొరికిన వజ్రాలను వజ్రాల కార్యాలయానికి తీసుకువెళ్లి కార్యాలయంలో అప్పగించారు. భూమిని లీజుకు తీసుకొని తమ పొలంలో గని ఏర్పాటు చేసుకున్నామని, వారం రోజుల్లోనే తమకు ఎనిమిది వజ్రాలు దొరికాయి అని, తమ వద్ద అవి ఉండడం సేఫ్ కాదని భావించి కార్యాలయంలో అప్పగించినట్లు రచన తెలిపారు.వీరికి దొరికిన మొత్తం ఎనిమిది వజ్రాల బరువు 3.10 క్యారెట్లు గా ఉందని, వీటిలో ఆరు అత్యుత్తమ నాణ్యత కలిగి ఉండగా, రెండు కాస్త తక్కువ గ్రేడ్ లో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. త్వరలో ఈ వజ్రాలను వేలం వేసి వచ్చిన మొత్తాన్ని రచన గోల్దార్ కు అందజేస్తామని అధికారులు వెల్లడించారు. ఈ వజ్రాలకు మంచి ధర వచ్చే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు పన్నా



ప్రాంతంలో వజ్రాలు దొరకడం కొత్త కాదు. ఈ ప్రాంతంలో చాలామంది రాత్రికి రాత్రే వజ్రాల కారణంగా లక్షాధికారులు అయ్యారు. అయితే ఒక వారం రోజుల వ్యవధిలోనే ఎనిమిది వజ్రాలు దొరకటం మాత్రం చాలా అరుదైన విషయమని ఇక్కడ వారు అనుకుంటున్నారు. అదృష్ట లక్ష్మి వరిస్తే ఇలానే ఉంటుందని ఈ వార్త విన్న ప్రతి ఒక్కరు చెప్పుకుంటున్నారు.

# బాంబు పేల్చిన మైక్రోసాఫ్ట్: తట్టుకోలేని దెబ్బ - విలవిల




న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాంబు పేల్చారు. హెచ్-1బీ వీసాలపై ఏటా 1,00,000 డాలర్ల ఫీజును విధించే కొత్త విధానాన్ని ప్రకటించారు. ఇది- భారతీయ ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఎందుకంటే- హెచ్ 1బీ వీసాలను పొందే వారిలో అత్యధిక శాతం భారతీయులే ఉన్నారు. ఈ నిర్ణయం హెచ్-1బీ వీసాల చరిత్రలో ఇప్పటి వరకు చోటు చేసుకున్న అతిపెద్ద సవరణల్లో ఒకటి.ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ రంగంలోకి దిగింది. తమ విదేశీ ఉద్యోగులందరినీ కూడా ఎట్టిపరిస్థితుల్లోనూ ఆదివారం నాటికి అమెరికాకు తిరిగి రావాలని ఆదేశించింది. భారత్ సహా అమెరికా బయటి దేశాల్లో పని చేసే టాప్ టు బాటమ్ ఉద్యోగలందరికీ ఈ మేరకు ఇంటర్నల్ ఇమెయిల్స్ పంపించింది. హెచ్1బీ వీసాలపై ప్రకటన వెలువడిన రెండు గంటల్లోనే మైక్రోసాఫ్ట్ ఈ ఇమెయిల్స్ పంపించింది. ఈ నెల 21 అంటే ఆదివారం నాటికి హెచ్-1బీ, హెచ్-4 వీసా ఉద్యోగులందరూ కూడా అమెరికాకు తిరిగి రావాలని మైక్రోసాఫ్ట్ సూచించినట్లు రాయిటర్స్ వెల్లడించింది.ప్రస్తుతం అమెరికాలో ఉన్న తమ హెచ్-1బీ వీసా ఉద్యోగులు సమీప భవిష్యత్తులో కూడా ఇక్కడే ఉండి పనిచేయాలని కూడా సూచించింది. అమెరికన్లు ఎవరూ కూడా విదేశాల్లోని తమ కార్యాలయాల ద్వారా పని చేసే అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే మైక్రోసాఫ్ట్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలో రెండో అతిపెద్ద టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్. అటువంటి కంపెనీ కూడా డొనాల్డ్ ట్రంప్ విధించిన హెచ్ 1బీ వీసాల విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తోందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.మైక్రోసాఫ్ట్‌తో పాటు జేపీ మోర్గాన్ కూడా బయటి దేశాల్లో పని చేస్తోన్నహెచ్-1బీ వీసాదారులను ఆదివారం నాటికి తిరిగి రావాలని సూచించినట్లు రాయిటర్స్ తెలిపింది. వీసా వార్షిక ఫీజు పెంపుపై టెక్ కంపెనీలు ఇప్పటివరకు పెద్దగా స్పందించలేదు. అమెజాన్, ఆపిల్, గూగుల్, మెటా వంటి అతిపెద్ద అమెరికన్ టెక్ కంపెనీలకు విదేశాల్లో కూడా వేలాదిమంది ఉద్యోగులు ఉన్నారు. వారందరూ కూడా వెనక్కి వెళ్లాల్సి రావొచ్చనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి.

# పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులపై కీలక అప్డేట్, ఖాతాల్లో రూ 7 వేలు..!



అమరావతి : పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ లబ్దిదారులకు బిగ్ అప్డేట్స్. ఈ రెండు పథకాల నిధులను మరోసారి ఒకే సారి విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముహూర్తం సైతం ఖరారైంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను పీఎం కిసాన్ తో కలిపి ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో జమ చేసింది. అర్హత ఉండీ జమ కాని రైతులకు మరో సారి అవకాశం కల్పించింది. కాగా.. ఇప్పుడు అన్నదాత సుఖీభవ రెండో విడత - పీఎం కిసాన్ కలిపి రూ 7 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.కూటమి నేతలు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ప్రతీ ఏటా కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ తో కలిపి రూ 20 వేలు ఇస్తామని ఎన్నిక ల వేళ హామీ ఇచ్చారు. ఇప్పుడు రైతులకు పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధుల విడుదల దిశగా కార్యాచరణ సిద్దం అవుతోంది. అక్టోబర్ 18న ఈ రెండు పథకాల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని సూత్ర ప్రాయంగా నిర్ణయించారు. దీపావళి వేళ రైతులకు నిధులు అందించాలని కేంద్రం భావిస్తోంది.దీంతో, పీఎం కిసాన్ తో పాటుగా మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించటంతో అదే రోజున ఈ పథకానికి సంబంధించిని నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత నిధులను ఆగస్టు 2న విడుదల చేసారు. 21వ విడత నిధులను దీపావళికి విడుదల చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ఏప్రిల్-జూలై మధ్య 41.58 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయాల్సిన నిధుల్ని ఆగస్టు 2న జమ చేసారు. పీఎం కిసాన్ కింద ఏటా రూ.6వేలు ఇస్తుండగా, అన్నదాత-సుఖీభవ కింద రూ.14వేలు ఇస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. వీటిని కేంద్రంతోపాటు మూడు విడతలుగా ఇస్తామని అధికార వర్గాలు తెలిపాయి. దీని ప్రకారం.. అక్టోబర్ 18న కేంద్రం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు జమ చేస్తాయని సమాచారం. అయితే కౌలు రైతులకు కేంద్రం పీఎం కిసాన్ నిధులు ఇవ్వడం లేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే అన్నదాత-సుఖీభవ కింద రెండు విడతల్లో రూ.20 వేలు చెల్లించాలని నిర్ణయించింది. దీనిలో మొదటి విడతగా వచ్చే అక్టోబరులో రూ.10వేలు చెల్లిస్తామని వ్యవసాయ శాఖ తెలిపింది.ఇప్పటివరకు అన్నదాత-సుఖీభవ పథకం కింద సుమారు 46.64 లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ పథకానికి అర్హులైన రైతుల భూ వివరాలను వెబ్‌ల్యాండ్ నుంచి తీసుకుని, అన్నదాత-సుఖీభవ పోర్టల్ ద్వారా గ్రామస్థాయిలో ధ్రువీకరణ చేశారు. భూమి లేని కౌలు రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందటానికి కౌలు గుర్తింపు కార్డు పొంది, ఈ-క్రాపులో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 2025-26లో ఇంతవరకు 5.9లక్షల కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకానికి అర్హత కలిగిన రైతులు ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ల ద్వారా తమ అర్హతను పరిశీలించుకునే అవకాశం కల్పించారు. దీపావళికి ముందే ఈ పథకాల నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

# Bomb Scares Rock Delhi Schools; Students, Satff Evacuated in Panic




Delhi woke up to chaos on Tuesday morning as multiple schools, including Delhi Public School Dwarka and Krishna Model Public School, received chilling bomb threats. Terrified students and teachers were rushed out of classrooms while police and bomb disposal squads raced against time to secure the premises.The first alarm rang out from a school in Najafgarh around 6:30 am, sparking an immediate emergency response. Police, fire officials, and bomb squads swarmed the campuses, combing every corner while anxious parents rushed to the gates. Exams were in progress when the threats landed, adding to the fear and disruption.This is not an isolated incident. In recent months, Delhi has been rattled by a spike in hoax bomb threats aimed at schools, hospitals, luxury hotels, and even courts. On September 13, Hotel Taj Palace and two branches of Max Hospital were also targeted, forcing frantic evacuations before investigators confirmed the threats were false alarms.Police confirmed that all necessary precautions were taken, with full-scale evacuations and detailed searches conducted. No explosives were found, but officials admitted the pattern of repeated hoaxes is causing deep anxiety and widespread disruption across the capital.While these bomb scares have so far proven to be false, the psychological toll on students, parents, and Delhi residents is very real. Each call triggers a citywide security scramble, drains resources, and keeps the specter of danger hanging over daily life. Authorities have launched investigations to track the culprits behind this wave of terror-by-hoax.

## Nandini Prices in Karnataka May Drop After GST Cut from September 22




Dairy lovers in Karnataka could soon see lower prices on Nandini products, as the Karnataka Milk Federation (KMF) is preparing a rollback on curd, ghee, butter, and lassi. The move comes after the central government reduced GST on dairy products from 12% to 5%, effective September 22.According to reports, curd prices may drop by ?4 per litre, reversing the recent hike. A final decision is expected after a KMF meeting on September 20, with the new rates likely to be implemented from September 22. This would bring much-needed relief to middle and lower-income families across Karnataka.Nandini is a household name in Karnataka, and almost every family depends on its products daily. The ?4 rollback on curd and milk, along with cuts on ghee, butter, and lassi, is expected to reduce household expenses across the state.While KMF's Nandini brand enjoys global recognition, this price cut reflects its strong focus on Karnataka consumers, ensuring quality products remain affordable.The official order is still awaited, but Karnataka households are hopeful of cheaper Nandini products starting September 22.

## Indian Racing Festival 2025 Grand Finale: Celebrity-Owned Teams to Battle It Out in Mumbai This December

The Indian Racing Festival (IRF) 2025 is set to roar into Mumbai this December with its grand finale, featuring India's second-ever night street race. The City of Dreams will transform into a high-speed arena as engines blaze through its streets, promising a spectacular motorsport spectacle.Round 5 of the Indian Racing Festival will take place on a 3.753 km street circuit in Navi Mumbai, starting from the iconic Palm Beach Road. The track features 14 challenging turns, testing the skill and speed of both Indian and international racers. This marks Mumbai's first-ever FIA-grade street race, highlighting the city's growing presence in the global motorsport arena.Actor Kichcha Sudeep, a known cricket enthusiast, has ventured into car racing and his team will compete alongside other celebrity teams, showcasing their skills and passion for motorsport.Maharashtra Chief Minister Devendra Fadnavis expressed his excitement about the event:"We are proud to bring the Indian Racing Festival to Navi Mumbai. This is a new milestone in Maharashtra's motorsport journey and will boost tourism. The race provides a platform not only for young racers but also for talent in engineering, technology, and event management."The RPPL, organizers of the IRF, have previously hosted successful street races in Hyderabad and Chennai. Now, Mumbai will witness a world-class motorsport festival with intense racing, celebrity teams, and global-level competition. Fans can expect thrilling laps, high-speed action, and unforgettable night racing excitement.

## What You Need to Know About Scuba Diving Safety After Zubeen Garg's Accident


The sudden demise of singer Zubeen Garg in a scuba diving accident in Singapore has left the Indian music scene in mourning. He was in the city for the North East Festival when the tragedy occurred. Despite efforts to save him, he succumbed to his injuries. This incident has reignited conversations about the critical importance of adhering to scuba diving safety protocols.Scuba diving offers an extraordinary glimpse into underwater life, but it demands strict adherence to safety guidelines. Even seasoned divers must remain vigilant, as a single error can lead to dire consequences. Here are some fundamental rules that all divers, especially beginners, should follow to ensure their dives are both safe and enjoyable.Before embarking on any dive, obtaining certification from a recognised agency such as PADI or SSI is crucial. This training equips divers with essential skills like handling equipment and understanding emergency procedures. Diving without proper certification is highly discouraged due to the inherent risks involved.The buddy system is another cornerstone of safe diving practices. Regardless of experience level, divers should never venture underwater alone. Having a buddy ensures mutual support during emergencies and enhances the overall diving experience by sharing equipment if needed.Planning your dive meticulously is vital for safety. Before submerging, establish a detailed plan covering aspects like maximum depth, total dive time, entry and exit points, and emergency procedures. Sticking to this plan is crucial as unexpected changes can lead to confusion and potential hazards.A cardinal rule of scuba diving is never to hold your breath underwater. Breathing normally prevents lung injuries caused by pressure changes and helps conserve air while maintaining calmness during dives.Ascending slowly is essential to avoid decompression sickness, commonly known as "the bends." Divers should make a safety stop at around 5 meters for three minutes and ascend no faster than 18 meters per minute to allow the body to safely release absorbed gases.Regularly monitoring air supply, gauges, and gear can prevent accidents. Ensuring that buoyancy control devices (BCDs) function correctly is crucial for depth management. Always verify that equipment fits well



and is in optimal condition before diving.Divers must respect their training limits and avoid deep or technical dives without appropriate training. Additionally, touching marine life or corals should be avoided to protect both diver safety and marine ecosys tems.Divers should be in good health before any dive. Avoiding alcohol, smoking, or diving with ailments like colds or fevers is advised. Staying hydrated, engaging in light exercise, and following dive leader briefings contribute significantly to safer dives.While scuba diving offers unforgettable experiences beneath the waves, it comes with responsibilities. With adequate training, discipline, and adherence to rules, divers can safely enjoy the ocean's wonders while safeguarding themselves and marine life.

## The Biopic of Yogi Adityanath Hits Theatres Across India

The film "Ajey: The Untold Story Of a Yogi," depicting the life of Uttar Pradesh Chief Minister Yogi Adityanath, premiered on Friday. It was shown on over 500 screens in India and 150 globally. Initially delayed by the Central Board of Film Certification, its release was enabled by a Bombay High Court decision on August 25. The film's producer, Ajay Mengi, expressed satisfaction with the positive reception. Directed by Ravindra Gautam, known for "Maharani" season two, the film is based on Shantanu Gupta's book "The Monk Who Became Chief Minister." In Uttar Pradesh, it is screened on about 150 screens. Reports from Lucknow and Varanasi indicate enthusiastic audience reactions, with chants of "Yogi Yogi" and "Jai Shri Ram" during screenings.Director Gautam believes the film will succeed commercially due to its strong connection with audiences. Extensive research was conducted, including watching videos of Adityanath and visiting his ancestral




home in Uttarakhand. The crew also spent time in Gorakhpur, where Adityanath serves as the head priest of the Gorakhnath Mutt.Anant Joshi, portraying Yogi Adityanath, undertook significant research for his role. He aimed to understand how Yogi ji reacts in various situations. Gautam noted that Joshi immersed himself in the character to deliver an authentic performance.Producer Ajay Mengi shared his excitement about the feedback received both domestically and internationally. He stated, "The feedback is heartening. And that's very satisfying because we put our heart behind this movie." Mengi emphasized that commercial success was secondary to the heartfelt response from viewers.Mengi explained his motivation for producing the film wasn't financial gain but rather to demonstrate that passionate storytelling can leave a lasting impact. "I came all the way here not to make money. I came here to make a point -- that honest movies, told from the heart with passion do go on to leave a mark," he said.

**Notable Cast Members**

The film features Bhojpuri star Dinesh Lal Yadav Nirahua, a former BJP MP, alongside veteran actors Paresh Rawal and Pavan Malhotra. Their performances contribute significantly to bringing this story to life on screen.The film's journey to release faced challenges but ultimately reached audiences successfully. It highlights an extraordinary individual's journey against odds, resonating with viewers across India and beyond.

# PoK Terror Bases Relocate to Khyber Pakhtunkhwa After India's Operation Sindoor



Following India's Operation Sindoor in May 2025, the pattern of terrorist activities in Pakistan and Pakistan-occupied Kashmir (PoK) has changed substantially, according to PTI. These reports indicate that groups like Jaish-e-Mohammed (JeM) and Hizbul Mujahideen (HM), reportedly supported by Pakistan, are relocating their bases to Khyber Pakhtunkhwa (KPK). Experts cited in the media suggest this is a strategic move rather than just a reaction to Indian strikes.Media sources note that PoK is now more exposed to precise Indian strikes, while Khyber Pakhtunkhwa offers a safer base for terrorists due to its geographical depth, proximity to the Afghan border, and established jihadist infrastructure. As a result, several terrorist organisations are transferring operations to KPK, reports add.On 7 May 2025, the Indian Air Force and Army launched Operation Sindoor, targeting nine major terrorist sites in Pakistan and PoK, media reports say. Key locations reportedly included:According to reports, at least 100 terrorists were killed. The Markaz Tayyaba camp is notorious for training terrorists like Ajmal Kasab and David Headley, involved in the 2008 Mumbai attacks. Indian forces also reportedly dismantled bases in Sialkot, Muzaffarabad, Kotli, Bhimber, and other areas. Between 7 and 10 May, reports say 13 Pakistani military installations and airbases were targeted.Media reports indicate that Pakistan's government machinery is allegedly aiding the relocation of these groups. Organisations like JeM reportedly hold public gatherings under police protection, while political-religious groups such as Jamiat Ulema-e-Islam (JUI) are covertly involved.Recently, JeM reportedly conducted a large recruitment drive in Garhi Habibullah, Mansehra district, KPK, just hours before an India-Pakistan Asia Cup cricket match. While presented as a religious event, reports say it served as a recruitment campaign for new fighters.The rally reportedly included JeM and JUI activists. On stage was Masood Ilyas Kashmiri alias Abu Mohammad, JeM's KPK head and close associate of founder Maulana Masood Azhar, who remains on India's most-wanted terrorist list. Intelligence sources quoted in media reports say the primary purpose was to recruit new operatives for JeM's expanding training centre, 'Markaz Shuhada-e-Islam,' in Mansehra.

# Microsoft Warns Employees!

Leading tech company, Microsoft has issued a new communication to its workers after the Donald Trump administration imposed a new regulation of the H1B visa policy in United States. This communication is going to be a crucial one for the Indian community working in United States.It is being reported that leading companies like Microsoft and JP Morgan have reportedly instructed their employees who are currently on H1B Visa must return to United States immediately.Anyone who went to their home countries with a valid H1B with these companies are instructed to return on priority. This is primarily due to the new regulation imposed by the Trump administration, which would mandate companies to pay $100K if their employee arrives in the United States after September 21.So all the leading companies in the United States, which have their private workforce from other countries have instructed to return to United States on priority in order to avoid the arrival fee.Starting from September 21, any H1B visa holder who wishes to return to the United States must have his company pay 100K dollars to the United States government on arrival.

# Saudi Arabia Will Defend Pakistan If India Wages War: Defence Minister Khawaja Asif

Pakistan's Defence Minister Khawaja Asif on Friday said that Saudi Arabia has committed to defending Pakistan if India were to declare war against it. This affirmation highlights the 'strategic mutual assistance' component of a new defense agreement signed between the two nations this week, NDTV reported.Minister Asif, speaking to the Pakistani news channel Geo TV, left no room for doubt, stating, "Yes, absolutely. There is no doubt about it." He compared the pact to Article 5 of the NATO treaty, which enshrines the principle of 'collective defense,' meaning an attack on one member is considered an attack on all.He was careful to stress that the arrangement with Saudi Arabia is purely defensive, mirroring NATO's stance. "If there is aggression, whether against Saudi Arabia or Pakistan, we will jointly defend against it," he explained. In a separate comment to Reuters, Asif reiterated, "We have no intention of using this pact for any aggression... But if the parties are threatened, then obviously this arrangement will become operative."A key aspect of the agreement involves nuclear weapons. Asif confirmed that Pakistan's nuclear capabilities would be available for Saudi



Arabia's defense under this pact, despite Pakistan's longstanding doctrine that its warheads are solely for use against India."Our capabilities will absolutely be available under this pact," he said, adding that Pakistan has a clean record of allowing inspections of its nuclear facilities. A senior Saudi official, when asked if this obligates Pakistan to provide a nuclear shield, told Reuters the deal is a "comprehensive defensive agreement that encompasses all military means."The mutual defense agreement was formalized during Pakistani Prime Minister Shehbaz Sharif's visit to Riyadh. A key clause stipulates that "any aggression against either country shall be considered an aggression against both."In response to the pact, the Indian government acknowledged that it "formalises a long-standing arrangement between the two countries" and stated that its implications are under consideration. Military and political analysts view the deal as a union of Riyadh's financial power with Islamabad's nuclear arsenal, representing a major strategic victory for both nations. For Pakistan, it provides formidable financial backing and the potential for a broader 'Arab nations alliance.' For Saudi Arabia, it secures a 'nuclear shield,' altering the strategic balance in a region where Israel has been the only West Asian nation with access to nuclear weapons. This development is also expected to be closely monitored by Iran.India and Pakistan's ties have hit a new low following the terrorist attack in Pahalgam on April 22.In retaliation, India launched Operation Sindoor, striking nine terror infrastructure in Pakistan and in the Pakistan-occupied-Kashmir on May 7. In response, Pakistan tried to attack the border regions but India successfully neutralised drone, and missile attacks.India targeted runways, hangars, command and control centres, radar bases, missile sites and weapon storage areas. New Delhi also struck Pakistani military bases at Rafiqui, Murid, Rahim Yar Khan, Sukkur and Chunian while causing damage to the air bases in Skardu, Bholari, Jacobabad and Sargodha.

# iPhone 17 Is Here: India Shakes With Mad Crowds!

The much anticipated iPhone 17 which happens to be the newest variant of the iPhone line got released today in India and there was absolutely mad rush for the same at the highest capacity. This situation has led to a frenzy at many retails outlets across the country. According to several viral videos on social media, fights broke out between people outside the Apple retail stores.A scuffle at the Apple Store in Mumbai's Bandra Kurla Complex (BKC) during the launch of the iPhone 17 series on September 19, 2025, showed mad crowds outside the venue as people fought to get their hands on the new iPhone series.This event is part of a broader trend where the iPhone 17 series, launched on the same day, saw significant interest across India, with reports of overnight queues and high pre-booking numbers.Despite the high starting price of ?82,900 and discussions on affordability given India's average monthly salary of ?25,000, the new iPhone has received significant rush from the Indian folk.The incident underscores the cultural and economic dynamics of tech launches in India, where the desire for premium products like the iPhone often leads to public displays of wealth.Meanwhile, while the country is




suffering from unemployment and related bad parameters, this incident outside the Apple outlet has led to several implications of the prevailing situations.

# 100K For H-1B: American Dream Over For Indians?



The Donald Trump administration in the United States is imposing a new regulation in connection with the H1B visa policy in the country which could directly affect scores of the visa workers who are employed by private companies.US President Donald Trump's announcement of a $100,000 H-1B visa fee has come as a major shock for Indians. His decisions often appear arbitrary, similar to the way local landlords in India act without considering the wider impact.While it is fair for a leader to prioritize his own nation's interests, using that logic to repeatedly impose sudden shocks on other countries is unreasonable. India, in particular, seems to face the brunt of these actions. The real strength to counter this does not lie only with the Indian government, but also with ordinary Indian citizens. Instead of protests or street demonstrations, a more powerful response lies in everyday consumer choices.By reducing dependence on American products and services, Indians can send a clear message. For example, not buying an iPhone will not cause any loss to daily life, shopping on Flipkart instead of Amazon is an easy alternative, and Ola can replace Uber. Even in food and beverages, Indians can avoid McDonald's, Coca-Cola, Starbucks, and choose local substitutes.In the United States, industry lobbies are highly influential. If their revenues fall, they will put pressure on the government to soften its stance. Therefore, if Indians collectively and consistently reduce the use of American products, the economic impact will reach Washington within a short time.Of course, some essentials like Microsoft may remain unavoidable, but avoiding luxury or lifestyle products such as Apple, Nike, Pepsi, or Netflix is very much possible. Ultimately, the most effective "return gift" to Trump's tariffs and visa shocks can come from the average Indian consumer. Millions of small decisions can add up to a powerful signal that India cannot be taken lightly.







## ఓడినా ఒమన్ ఆకట్టుకుంది.. ఆ క్రెడిట్ అతనిదే: సూర్యకుమార్ యాదవ్



ఒమన్ ఓటమిపాలైనా.. ఆ జట్టు ప్రదర్శన ఆకట్టుకుందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. ఒమన్ కోచ్ సులక్షణ్ కురకర్ణి వల్లే ఆ జట్టు మెరుగైన ప్రదర్శన చేసిందన్నాడు. ఆసియా కప్ 2025లో భాగంగా శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 21 పరుగుల తేడాతో ఒమన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన సూర్య.. ఒమన్ జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఒమన్ బ్యాటింగ్ అద్భుతమని కొనియాడాడు.'తదుపరి మ్యాచ్ నుంచి నేను 11వ స్థానంలో ఆడే ప్రయత్నం చేస్తాను. మొత్తం మీద ఒమన్ అసాధారణమైన క్రికెట్ ఆడింది. వారి ఆట నన్ను బాగా ఆకట్టుకుంది. ఒమన్ కోచ్ సులు సర్(సులక్షణ్ కులకర్ణి) గురించి నాకు తెలుసు. ఆయన వల్లే ఒమన్ జట్టుకు కచ్చితత్వం వచ్చింది. ముఖ్యంగా ఆ జట్టు బ్యాటింగ్ చేసిన తీరు అమోఘం. వారి ఆటను నేను నిజంగా ఆస్వాదించాను.ఎక్కువగా బెంచ్‌పై కూర్చొని ఒక్కసారిగా జట్టు తరఫున బరిలోకి దిగి రాణించడం కొంచెం కష్టం. ఇక్కడ వాతావరణం చాలా ఉక్కపోతగా ఉంది. హార్దిక్ పాండ్యా ఔట్ అయిన విధారం దురదృష్టకరం. కానీ అతన్ని ఆట నుంచి ఏ మాత్రం దూరం చేయలేం. హార్దిక్ బౌలింగ్ చేసిన తీరు అద్భుతం. సూపర్ 4 మ్యాచ్‌లకు అన్ని విధాల సిద్దంగా ఉన్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26), తిలక్ వర్మ(18 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 29) దూకుడుగా ఆడారు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్(2/23), జితేన్(2/33), అమీర్ కలీమ్(2/31) రెండేసి వికెట్లు తీసారు.అనంతరం ఒమన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 167 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఒమన్ బ్యాటర్లలో అమీర్ కలీమ్(46 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 64), హమ్మద్ మిర్జా(33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించగా.. కెప్టెన్ జతిందర్ సింగ్(33 బంతుల్లో 5 ఫోర్లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌ను టీమిండియా పూర్తిగా సన్నాహకంగా ఉపయోగించుకుంది. అందరికి బ్యాటింగ్ ఇవ్వడంతో పాటు బౌలింగ్ ఇచ్చింది.ఈ మ్యాచ్‌లో ఒమన్ ఓడినా.. తమ స్థాయికి మించిన ప్రదర్శన కనబర్చింది. బౌలింగ్‌లో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంతో పాటు బ్యాటింగ్‌లో భారత బౌలర్లను చెడుగుడు ఆడింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలు అందుకున్న భారత్.. ఈ మ్యాచ్‌లో కాస్త కష్టంగానే గెలుపొందింది.

## సూపర్-4లో భారత్‌కు భారీ ముప్పు.. ఈ 5 విషయాలు ప్రమాదకరం!

ఆసియా కప్ 2025లో భాగంగా మరోసారి భారత్-పాక్ పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 21న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్లు సూపర్-4 తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించినప్పటికీ.. సూపర్-4లో టీమిండియా అప్రమత్తంగా ఉండటానికి 5 ముఖ్య కారణాలు ఉన్నాయి.

1. అంచనాకు అందనా జట్టు

పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత అంచనాకు అందని జట్టుగా పరిగణిస్తారు. వారు గెలిచే మ్యాచ్‌లను కూడా ఊహించని విధంగా కోల్పోతారు. అదే విధంగా ఓడిపోయే మ్యాచ్‌లను కూడా గెలిచేస్తారు. ఇటీవల కాలంలో ఫామ్ సరిగ్గా లేకపోయినా.. ఒకే మ్యాచ్‌లో జట్టు మొత్తం తమ ఆటతీరును మార్చేసి ప్రమాదకరంగా మారే సత్తా వారికుంది. పాక్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు.

2. ఓవర్ కాన్ఫిడెన్స్

ఏ జట్టు అయినా ఎక్కువ కాలం మంచి ఫామ్ లో ఉన్నప్పుడు.. అప్పుడప్పుడు ఓ చెత్త మ్యాచ్ ఆడే అవకాశం ఉంటుంది. 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టుకు ఇదే జరిగింది. టీమిండియా టీ20 ఫార్మాట్లో చాలా కాలంగా అద్భుతంగా రాణిస్తోంది. ఒకవేళ పాకిస్థాన్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి ప్రదర్శన ఎదురైతే.. అది భారత్‌కు ఇబ్బందికరంగా మారుతుంది. గత 7 మ్యాచ్‌లలో పాకిస్థాన్ పై భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.

3. దుబాయ్ స్టేడియంలో అనుభవం

పాకిస్థాన్ జట్టుకు దుబాయ్ స్టేడియంలో ఆడిన అనుభవం చాలా ఎక్కువ. ప్రపంచ కప్ చరిత్రలో భారత్ కు పాకిస్థాన్ చేతిలో ఒక్కసారి మాత్రమే ఓటమి ఎదురైంది. అది కూడా దుబాయ్ స్టేడియంలోనే కావడం గమనార్హం. పాకిస్థాన్ ఈ మైదానంలో 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇతర ఏ జట్టు కూడా 15 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఈ మైదానంపై ఉన్న అవగాహన వారికి ఒక అదనపు బలంగా పనిచేస్తుంది.

4. ప్రతీకారం తీర్చుకోవాలనే కసి

గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో పాకిస్థాన్ అవమానాన్ని ఎదుర్కొంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఏకపక్షంగా ఓడిపోవడం, మ్యాచ్ తర్వాత కూడా కరచాలనం చేయకపోవడం వంటి ఘటనలు పాకిస్థాన్ ఆటగాళ్లలో ప్రతీకార జ్వాలలను రగిలించాయి. దీనికి తోడు రిఫరీని తొలగించాలనే వారి డిమాండ్ కూడా తిరస్కరించబడింది. ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరింత కసిని పెంచుతాయి.

5. 2022లో ఎదురైన అనుభవం

2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో కూడా ఇదే యూఏఈలో భారత్ పాకిస్థాన్‌పై గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించింది. కానీ ఆ తర్వాత సూపర్-4లో పాకిస్థాన్ టీమిండియాను ఓడించింది. ఆ మ్యాచ్ కూడా ఇదే మైదానంలో జరిగింది. అదే చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవడం భారత జట్టుకు చాలా అవసరం. గతంలో ఎదురైన ఓటమిని భారత్ దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా ఆడాలి.

# దసరా కల్లా నేషనల్ క్రష్ ఎంట్రీ పై క్లారిటీ!



బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ క్రిష్ నుంచి 'క్రిష్ 4'కి సన్నాహకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈసారి హృతిక్ రోషన్ నటించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా తీసుకుంటున్నారు. దీంతో సినిమా మరింత ప్రతిష్టాత్మ కంగా మారింది. హృతిక్ మేకింగ్..టేకింగ్ ఎలా ఉంటుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రతీ పని హృతిక్ దగ్గరుండి చూసుకుంటున్నాడు. స్క్రిప్ట్ సిద్దం చేయడం దగ్గర నుంచి ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులన్ని తన కను సన్నలోనే జరుగుతున్నాయి. ఈ విషయంలో డాడ్ రాకేష్ రోషన్ నిర్మాతగా వెనుకుండి తాను తనయుడికి అందించాల్సినవన్నీ అందించడమే.తనయుడు కెప్టెన్ అవుతోన్న చిత్రం కావడంతో తండ్రి కూడా అంతే సంతోషంగా ఉన్నారు. తనయుడిగా నటనకే పరిమితమవ్వకుండా డాడీ బాధ్యతలు కూడా హృతిక్ తీసుకోవడంతో తనయుడిని చూసి మురిసిపోతున్నారు. ఈ నేపథ్యంలో సినిమా గురించి ప్రపంచమే గొప్ప గా మాట్లాడుకునే స్థాయిలో ఉండాలంటే? తన నిర్మాణ సంస్థతో పాటు భారీ నిర్మాణ సంస్థలు కూడా సినిమాలో భాగం అవ్వొచ్చు అంటూ పబ్లిక్ గా ప్రకటించారు. దీంతో పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. బాలీవుడ్ సంస్థలకు పోటీగా పెట్టుబడి పెట్టడానికి రెడీ అవుతున్నాయి.ఈ సినిమాలో హీరోయిన్ గా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా నటిస్తోందని ప్రచారం కొన్ని రోజులుగా వైరల్ అవుతోన్న నసంగతి తెలిసిందే. బాలీవుడ్ లో ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా రష్మికని ఏరికోరి మరీ తీసుకుంటు న్నారే ప్రచారం తారెత్తిపోతుంది. పాన్ ఇండియాలో అమ్మడికి ఉన్న ఇమేజ్ కారణంగానే ఇంత పెద్ద ప్రాజెక్ట్ లో భాతగమవుతుందనే వార్త దావానాలా వ్యాపించింది. మరి ఇందులో నిజమెంత? అంటే ఇప్పటికే నిర్మాణ వర్గాలు ఆమెని అప్రోచ్ అవ్వడం...సానుకూలంగా స్పందించడం జరిగిందని వస్తోంది అన్నది వాస్తవమే.అయితే క్లారిటీ రావడానికి మాత్రం మరికొన్ని రోజులు పడుతుందని తెలిసింది. నిర్వాహకులు ఆమెను అప్రోచ్ అవ్వగా జాయిన్ అవుతాననే ప్రామిస్ చేసిందట. కానీ అదే విషయాన్ని క్లియర్ గా ఇప్పుడే చెప్పలేనని దసరా కల్లా తాజా సినిమాలపై ఓ క్లారిటీ వస్తుందని..అనంతరం అగ్రిమెంట్ చేసుకుందామని సూచించిదట. ప్రస్తుతం రష్మిక తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. వీటిలో ఓ లేడీ ఓరియేంటెడ్ చిత్రం కూడా ఉన్న సంగతి తెలిసిందే.


# రామ్ చరణ్‌కి జోడీగా సీతమ్మ!



రామ్ చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న పెద్ది షూటింగ్ ముగింపు దశకు చేరుకుంటోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి విరామం లేకుండానే పని చేయడంతో? షూటింగ్ ఎక్కడా డిస్టర్బ్ కాలేదు. ఈ నెలాఖరుకల్లా చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చేస్తుంది. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో సుకుమార్ కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఆర్సీ 17 ప్రకటించడంతో కొన్ని రోజులుగా సుకుమార్ ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. తాజాగా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగవంతం చేసారు.పెద్ది పూర్తయిన వెంటనే పట్టాలెక్కించాల్సిన నేపథ్యంలో? పనులు వేగవంతం చేసారు. అయితే సినిమాలో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంత వరకూ ఖరారు కాలేదు. టెక్నికల్ టీమ్ వరకూ సుకుమార్ పెద్దగా వర్కౌట్ చేయాల్సిన పనిలేదు. తన పాత టీమ్ ఎప్పుడూ సిద్దంగానే ఉంటుంది. డీవోపీ, సంగీత దర్శకుల విషయంలో ఆయన కొత్తవాళ్లను వెతుక్కోవాల్సిన పనిలేదు. ఆ ఇద్దరు సుకుమార్ కు అన్ని రకాలుగా అండగా నిలబడతారు. అక్కడే సుకుమార్ కి సగం పని పూర్తయిపోతుంది. తాను నమ్మిన అసిసెంట్లు, అసోసియేట్ డైరెక్టర్లు అంతే కమిట్ మెంట్ తో పని చేస్తారు.ఆ రకంగా బ్యాకెండ్ లో సుకుమార్ కి మంచి టెక్నికల్ టీమ్ ఉంది. మరి సినిమాలో హీరోయిన్ సంగతేంటి? అంటే బాలీవుడ్ నటి కృతిసనన్ ని ఎంపిక చేసే ఆలోచన లో ఉన్నట్లు లీకైంది. సుకుమార్ రాసిన హీరోయిన్ పాత్రకు కృతి సనన్ పర్ఫెక్ట్ గా సూటువుతందని..తన మీద మళ్లీ ప్రత్యేకంగా ఫోటో షూట్..ఆడిషన్ లాంటివి చేయకుండానే ఎంపిక చేయొచ్చని భావిస్తున్నారట. గతంలో సుకుమార్ తో పని చేసి అనుభవం కృతి సనన్ కి ఉంది. మహేష్ హీరోగా నటించిన వన్ సినిమాలో ఈ భామనే హీరోయిన్. టాలీవుడ్ లో డెబ్యూ చిత్రమిదే.కానీ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. అటుపై కృతి మరో రెండు..మూడు తెలుగు సినిమాలు చేసి బాలీవుడ్ కి వెళ్లిపోయింది. అప్పటి నుంచి మళ్లీ తెలుగు సినిమా వైపు చూడలేదు. మళ్లీ సుకుమార్ కారణంగానే టాలీవుడ్ లో సెకెండ్ ఛాన్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. మరి తుదిగా ఆ ఛాన్స్ తనకే సొంతమవుతుందా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం కృతి సనన్ బాలీవుడ్ లో బిజీగా ఉంది. వరుసగా స్టార్ హీరోల చిత్రాల్లో నటిస్తోంది.

## షారుక్ కొడుకు డెబ్యూ.. తమన్నా ఫుల్ సాంగ్ చూశారా?

బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ రీసెంట్ గా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. హీరో అవుతారని అంతా అనుకుంటే రొటీన్ కు భిన్నంగా డైరెక్టర్ గా డెబ్యూ ఇచ్చారు. ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ తో దర్శకుడిగా మారారు. ఏడు ఎపిసోడ్ల ఆ సిరీస్.. ఇటీవల నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది.సిరీస్ లో షారుక్ ఖాన్ నుంచి దిశా పటానీ వరకు ఎంతో మంది స్టార్ సెలబ్రిటీలు నటించారు. టాలీవుడ్ దర్శక ధీరుడు రాజమౌళి కూడా క్యామియో రోల్ పోషించారు. అదే సమయంలో స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాతో స్పెషల్ సాంగ్ ను మేకర్స్ చేయించారు. గఫూర్ అంటూ సాగే ఆ సాంగ్ ను ఇప్పటికే గ్లింప్స్ రూపంలో రిలీజ్



చేశారు.కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తో ఓ రేంజ్ లో అదరగొడుతున్న తమన్నా.. గఫూర్ సాంగ్ లో కూడా అంతే రీతిలో సందడి చేశారు. ఫుల్ గ్రేస్ తో స్టెప్పులు వేసిన అమ్మడు.. తన అందచందాలతో మెప్పించారు. బాలీవుడ్ ఒకప్పటి విలన్లు అయిన శక్తి కపూర్, గుల్షన్ గ్రోవర్, రంజిత్ అందులో కనిపించారు. దీంతో సిరీస్ పై మంచి బజ్ క్రియేటైంది.అయితే తీరా సిరీస్ స్ట్రీమింగ్ అయ్యాక.. తమన్నా సాంగ్ లేకపోవడం సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చకు దారి తీసింది. ఎందుకు సాంగ్ డిలీట్ చేశారోనని అంతా డిస్కస్ చేసుకున్నారు. ఇంతలో మేకర్స్ రెస్పాండ్ అయ్యారు. గఫూర్ సాంగ్ సిరీస్ లో భాగం కాదని, దానిని కేవలం ప్రమోషనల్ వీడియోగా మాత్రమే చేశామని తెలిపారు.ఆ తర్వాత పూర్తి ప్రమోషనల్ వీడియోను విడిగా విడుదల చేస్తామని చెప్పిన మేకర్స్.. చెప్పినట్లు రిలీజ్ చేశారు. ప్రస్తుతం టాప్-10 ట్రెండింగ్ లో యూట్యూబ్ లో తమన్నా సాంగ్ సందడి చేస్తోంది. అందరినీ ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది. సాంగ్ లో మిల్కీ బ్యూటీ సిజ్లింగ్ డ్రెస్సెస్ తో అదరగొట్టేశారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.ఒక్కో స్టెప్.. తమన్నా దుమ్మురేపిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. తన గ్లామర్ తో కట్టిపడేస్తుందని అంటున్నారు. ఏదేమైనా సిరీస్ లో సాంగ్ ఉంటే ఇంకా బాగుండేదని కామెంట్లు పెడుతున్నారు. ఇప్పుడు యాడ్ చేసినా సూపర్ అని అంటున్నారు. అయితే మేకర్స్ మాత్రం ప్రమోషనల్ వీడియో అని అఫీషియల్ గా అనౌన్స్ చేసి.. గఫూర్ సాంగ్ ఫుల్ వీడియో షేర్ చేశారు. మరి మీరు చూశారా?

## అనుష్క బయటకొచ్చేది డిసెంబర్లోనా!

ఘాటీ సినిమా చేసినా? ఆ సినిమా ప్రచారంలో అనుష్క పాల్గొనలేదు. అందుకు కారణాలేంటి? అంటే రకరకాలు తెరపైకి వచ్చాయి. కానీ నిర్మాతలు మాత్రం అనుష్కతో ముందే ప్రచార పరంగా పాల్గొనదు అనే విషయాన్ని తను ముందే చెప్పిందని...ఆ విషయంలో తనకు అన్ని రకాలుగా సహకరించినట్లు తెలిపారు. కానీ ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేసి అనుష్క ప్రచారంలో పాల్గొనలేదు? ఏంటి? అన్న దానిపై ఎవరి సందేహాలు వారివి. సహజంగా ఓ పెద్ద నటి ప్రచారంలో పాల్గొనకపోతే పాజిటివిటీ కంటే నెగివిటీనే ఎక్కువ స్ప్రెడ్ అవుతుంది.ఈ అంశంపై సోషల్ మీడియా సహా మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అనుష్క మీడియా కంట పడకుండా తప్పించుకుని తిరుగుతందా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. ఇదంతా గతం. మరి స్వీటీ మళ్లీ బయటకు వచ్చేది ఎప్పుడు? అంటే డిసెంబర్ లో అందుకు అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం అనుష్క మలయాళంలో కథనార్ చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిింద.ఇ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. రిలీజ్ తేదీ ఇంకా వెల్లడించలేదు.ఇదే ఏడాది రిలీజ్ అవుతుందా? వచ్చే ఏడాది రిలీజ్ అవుతుందా? అన్న దానిపై సందేహాలున్నాయి. కానీ మాలీవుడ్ మీడియాలో డిసెంబర్లో రిలీజ్ ఉంటుందనే వార్త వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఆ సినిమా ప్రచారంలో అనుష్క భాగమవుతుందా? %-%ఘాటీ%-% తరహాలో స్కిప్ కొడుతుందా? అన్న సందేహాలు లేకపోలేదు. కానీ మాలీవుడ్ లో అనుష్క తప్పక బయటకు రావాల్సిన సమయం ఇది. కథనార్ అనుష్క మాలీవుడ్ డెబ్యూ. పైగా పాన్ ఇండియా రిలీజ్క. ఆరంభ చిత్రం ప్రచారంలోనే అనుష్క మీడియా కంట పడలేదంటే? అక్కడా నెగిటివిటీ తప్పదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM